


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఎన్టీఆర్ కృష్ణా

గురువారం 11 డిసెంబర్ 2025 పేజీలు 8

# వాడీవేడిగా వీఎంసీ కౌన్సిల్





- జగనన్న కాలనీలలో ఇళ్ల మంజూరు, నిర్మాణ దశలపై దద్దరిల్లిన కౌన్సిల్
- లబ్ధిదారులకు ఇళ్ల పంపిణీ విషయంలో ప్రభుత్వం మోసం చేస్తుందన్న వైసీపీ
- వైసీపీ పై టీడీపీ కార్పొరేటర్లు కౌంటర్ ఎటాక్

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వసభ్య సమావేశం బుధవారం వాడీవేడిగా ప్రారంభమైంది. జగనన్న కాలనీలలో ఇళ్ల మంజూరు, నిర్మాణ దశలపై చర్చ జరగగా లబ్ధిదారులకు ఇళ్ల పంపిణీ విషయంలో ప్రభుత్వం మోసం చేస్తుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు ఆరోపించారు. దీనికి తెలుగుదేశం పార్టీ సభ్యులు తీవ్ర అభ్యంతరం తెలుపుతూ వైసీపీ కార్పొరేటర్లపై కౌంటర్ ఎటాక్‌కు దిగారు. విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వసభ్య సమావేశం బుధవారం వాడీవేడిగా ప్రారంభమైంది. సమావేశం ప్రారంభమైన వెంటనే జగనన్న కాలనీలలో ఇళ్ల మంజూరు, నిర్మాణ దశలపై చర్చ జరిగింది. సీపీఎం ఫ్లోర్ లీడర్ బోయ సత్యబాబు ఈ అంశాన్ని లేవనెత్తి, వివిధ లేఅవుట్‌లలో ఎన్ని ఇళ్లు మంజూరయ్యాయి, ప్రస్తుతం అవి ఏ దశలో ఉన్నాయనే వివరాలను అధికారులను ప్రశ్నించారు. దీనికి అధికారులు ఇచ్చిన వివరణపై మిగతా 2లో...

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై

## కౌన్సిల్‌లో గందరగోళం

- కౌన్సిల్ పరిధిలో లేని అంశాలను లేవనెత్తుతున్నారంటూ టీడీపీ అభ్యంతరం
- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపిణ వైసీపీ కార్పొరేటర్లు
- టీడీపీ సభ్యుల వైఖరికి నిరసనగా వైసీపీ సభ్యుల వాకౌట్

(విజయవాడ కార్పొరేషన్ మేజర్ న్యూస్)

విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ కార్పొరేటర్ అడపా శేషు తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానం పై టీడీపీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌన్సిల్ పరిధిలో లేని అంశాలను లేవనేత్తున్నారంటు అభ్యంతరం తెలిపారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. టీడీపీ సభ్యుల వైఖరికి నిరసన వైసీపీ సభ్యులు వాకౌట్ చేశారు. అనంతరం డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శైలజా మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి 2

## పవన్ కల్యాణ్ సహకారంతో గుడివాడ అభివృద్ధి

- గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము
- రోడ్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యేలు వెనిగండ్ల, కష్టప్రసాద్

2లో

58,204 మంది అంగన్వాడీ వర్కర్లకు

## రూ.75కోట్లతో సెల్ ఫోన్లు

- ఐసీడీఎస్ రాష్ట్ర స్థాయిలో 98 శాతంతో ఏంం కేటగిరితో నాలుగో స్థానం
- గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మరింత వేగంగా సేవలు
- నూతన సాంకేతికతతో అంగన్వాడీ సేవలు అందించేందుకు 5 జి సెల్ ఫోన్లు
- మహిళాభివృద్ధి శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



వివరాలు 2లో

భక్తుల భద్రత, వసతులపై

## ప్రత్యేక దృష్టి

- మోడల్ గెస్ట్ హౌజ్‌లో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్
- 24 గంటలూ అందుబాటులో సమన్వయ శాఖల అధికారులు
- ఏర్పాట్లను పరిశీలించిన ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ



**ఎన్‌టీఆర్ జిల్లా, డిసెంబర్ 10, మేజర్ న్యూస్ :** ఈ నెల 11వ తేదీ గురువారం నుంచి 15వ తేదీ వరకు జరగనున్న భవానీ దీక్షల విరమణ కార్యక్రమానికి సంబంధించి భక్తుల భద్రతతో పాటు వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టిపెట్టినట్లు ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తెలిపారు. బుధవారం ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఇలక్కియ.. విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, మిగతా 2లో

(మొదటిపేజీ తరువాయి)

# వాడీవేడిగా వీఎంసీ కౌన్సిల్



అధికార, ప్రతిపక్ష సభ్యులు ఇద్దరూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇళ్ల నిర్మాణం పూర్తయి కూడా వాటిని లబ్ధిదారులకు అప్పగించకపోవడం వల్ల వారు ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ అప్పుల పాలవుతున్నారని సభ్యులు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో అధికార-ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. లబ్ధిదారులకు ఇళ్ల పంపిణీ విషయంలో ప్రభుత్వం మోసం చేస్తుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఆరోపించగా దీనికి తెలుగుదేశం పార్టీ సభ్యులు తీవ్ర అభ్యంతరం తెలుపుతూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం, టీడీపీ సభ్యులు టిడ్కో ఇళ్ల అంశాన్ని లేవనెత్తారు. దీనిపై మేయర్ అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం కమిషనర్ ధ్యాన్ చంద్ర జోక్యం చేసుకుని ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం గురించి సభకు వివరించారు. టిడ్కో ఇళ్లు వీఎంసీ పరిధిలో కాకుండా సీఆర్‌డీఏ పరిధిలో ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. జగనన్న కాలనీలు, టిడ్కో ఇళ్ల అంశాలపై సుదీర్ఘంగా జరిగిన చర్చతో సాధారణ సర్వసభ్య సమావేశం తీవ్ర ఉద్రిక్తతల మధ్య కొనసాగింది.

### మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై

## కౌన్సిల్‌లో గందరగోళం



వైఎస్ జగన్మోహన్ రెడ్డి రూ. 8,500 కోట్లతో ప్రతి పార్లమెంటు నియోజక వర్గంలో మెడికల్ కళాశాలలను నిర్మించాలనుకున్నారని, పేదలకు వైద్య విద్యను అందుబాటులోకి తేవాలన్న ఆ లక్ష్యానికి కూటమి ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని ఆయన ఆరోపించారు. కేవలం తమ అనుయాయుల కోసం 5 కోట్ల మంది ప్రజల మాటను తోసిపుచ్చి, కాలేజీలను తాకట్టు పెట్టడం దుర్మార్గమని మండిపడ్డారు. దీనికి నిరసనగా, కార్పొరేషన్‌లో టీడీపీ కార్పొరేటర్ల వైఖరిని ఖండిస్తూ తాము వాకౌట్ చేసినట్లు వారు తెలిపారు.

### భక్తుల భద్రత, వసతులపై ప్రత్యేక దృష్టి



శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఈవో వీకే శీనా నాయక్, పోలీస్, వీఎంసీ తదితర శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. ఘాట్ల వద్ద జల్లు స్నానాలు, కేశ ఖండన శాల, హోల్డింగ్ ఏరియాలు, గిరి ప్రదక్షిణ, క్యూలైన్లు, ప్రసాదాల కౌంటర్లు, అన్న ప్రసాదం తదితరాలకు సంబంధించి చేసిన ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఇలక్కియ మాట్లాడుతూ దాదాపు ఆరు లక్షల మంది భవానీ భక్తులు వచ్చేందుకు అవకాశముందని, ఈ నేపథ్యంలో భక్తుల భద్రతతో పాటు స్వచ్ఛమైన తాగునీరు, వివిధ మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు తెలిపారు. భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిరంతరం పారిశుధ్య కార్యక్రమాలు జరగనున్నట్లు వివరించారు. మోడల్ గెస్ట్ హౌజ్ వద్ద కమాండ్ కంట్రోల్ రూమ్ (సీసీసీ) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 24 గంటల పాటు మూడు షిఫ్ట్‌ల్లో వివిధ శాఖల అధికారులు ఇక్కడ విధులు నిర్వర్తిస్తారన్నారు. ఇరుముడి పాయింట్లు, హోమ గుండం, వినాయక టెంపుల్, హోల్డింగ్ ఏరియాలు, టోల్ గేట్, ఘాట్లు తదితర ప్రాంతాల్లోనూ సమన్వయ శాఖల బృందాలు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రతిఒక్కరూ సమన్వయంతో పనిచేసి భవానీ దీక్షల విరమణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఇలక్కియ కోరారు.

# 58,204 మంది అంగన్వాడీ వర్కర్లకు రూ.75 కోట్లతో సెల్ ఫోన్లు



**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మరింత వేగంగా సేవల్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ వర్కర్లకు 5 జి మొబైల్ ఫోన్లను అందిస్తున్నామని మహిళాభివృద్ధి శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. స్థానిక ఎన్టీఆర్ కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో బుధవారం అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న 58,204 మంది అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు 5 జి స్మార్ట్ ఫోన్లను అందించే కార్యక్రమాన్ని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్లకు రూ. 75 కోట్ల వ్యయంతో మొబైల్ ఫోన్లను పంపిణీ చేసామన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన 4 జి ఫోన్ లు సరిగ్గా పనిచేయలేదని, అందుకే కూటమి ప్రభుత్వం 5 జి నెట్ వర్క్ తో ఫోన్ లు అందించామన్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా 55,204 అంగన్వాడీ కేంద్రాల్లో దాదాపు లక్షా 25 వేల మంది సేవలు అందిస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నేడు సచివాలయంలో శాఖల, మంత్రులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో వివిధ శాఖల ర్యాంకులు ప్రకటించగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర స్థాయిలో 98 శాతం సేవలతో ఏంం కేటగిరి తో నాలుగో స్థానంలో నిలవటం అభినందనీయమన్నారు. దీన్ని నూరు శాతం సాధించే దిశగా ఉద్యోగులు మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు. నేను మంత్రిగా బాధ్యతలు స్వీకరించే నాటికి మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ర్యాంకింగ్ లో చివరి స్థాయిలో ఉండగా నేడు నాలుగో స్థాయికి తీసుకురావడం వెనుక ఉద్యోగులందరి సహకారంతో ఇది సాధ్యమైందన్నారు. గ్రామాల్లో తల్లిదండ్రులు తమ చిన్నారులను నమ్మకం, ధైర్యం, విశ్వాసంతో అంగన్వాడీలకు పంపిస్తున్నారన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా లో అంగన్వాడీ సెంటర్స్ లో పిల్లలను అందంగా తయారు చేయటానికి (పిల్లలను అందంగా అలంకరించటానికి) ముస్తాబు అనే ఒక కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా ప్రారంభించి మంచి ఫలితాలు సాధించిన తర్వాత ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అంగన్వాడీ వర్కర్లకు వేతనాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కాలంలోనే 3 సార్లు రూ. 1200 నుంచి రూ. 2,200 తిరిగి ఎన్ని ఆర్థికి ఇబ్బందులు ఉన్నప్పటికీ రూ. 11,500 వరకు వేతనాలు పెంచిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడీ టీచర్లకు, ఆశా వర్కర్లకు కూడా ప్రభుత్వ పథకాలకు అర్హత కలిగేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని, దీనిపై త్వరలో సానుకూల నిర్ణయం ఉంటుందన్నారు. 7 వేల అంగన్వాడీల్లో 5 వేల మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీలుగా మార్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని, మిగిలిన అంగన్వాడీలలో ఉన్న టీచర్లకు 10 తరగతి అర్హత వచ్చిన అనంతరం మెయిన్ అంగన్వాడీలుగా చేస్తామన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ సెంటర్లో పనిచేసే సిబ్బందిని అన్ని విధాల ఆదుకుంటున్నామని ఆర్థికంగా మీకు ఏం కావాలంటే అది చేయటానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని అయినప్పటికీ ఊరికే రోడ్ల మీదకు వచ్చి ధర్నాలు, నిరసనలు చేయడం తగదన్నారు. యాప్ లు తగ్గించమని ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. త్వరలో మీకు కొత్త యూనిఫాం చీరలు అందిస్తామన్నారు. ప్రతీ అంగన్వాడీ సెంటర్ కు మౌలిక వసతుల కల్పనకు లక్ష రూపాయలు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా అండగా ఉంటామని అదేసమయంలో శాఖాభివృద్ధికి కూడా మీరు సహకరిస్తారని ఆశిస్తున్నామన్నారు. అంగన్వాడీ ఆయాల జీతాల పెంపుపై కూడా దృష్టి సారించామని మంత్రి తెలియజేశారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమం కార్యదర్శి ఏ. సూర్య కుమారి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అంగన్వాడీలకు వచ్చే వారి శాతం 70 శాతం ఉండగా, రాష్ట్రంలో 96 శాతంగా ఉండటం అంగన్వాడీల పనితనానికి నిదర్శనమన్నారు. అనంతరం బాల్య వివాహ రహిత ఏపీ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమం శాఖ సంచాలకులు ఎం. వేణుగోపాల్ రెడ్డి, జాయింట్ డైరెక్టర్ కే. ప్రవీణా, జిల్లా ఇన్ ఛార్జ్ కలెక్టర్ ఎస్. ఇలక్కియా, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ షేక్ రుక్సానా సుల్తానా భేగం, అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్ వైజర్లు, బ్లాక్ ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# పవన్ కల్యాణ్ సహకారంతో గుడివాడ అభివృద్ధి

### రోడ్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యేలు వెనిగండ్ల, కష్ణప్రసాద్



గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ డిసెంబర్ 10: గుడివాడ అభివృద్ధికి డెప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహకారం మరువలేనిదని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ప్రజలందరి తరపున పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు చెబుతున్నానని ఎమ్మెల్యే రాము తెలిపారు. బుధవారం గుడ్లవల్లేరు మండలంలో రూ.1.50 కోట్ల నిధులతో రోడ్ల అభివృద్ధి పనులను ఎమ్మెల్యే రాముతో పాటు పెడన ఎమ్మెల్యే కాగిత కష్ణప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభించారు. గ్రామాల్లో రోడ్ల అభివృద్ధికి రూ.11 కోట్ల పంచాయతీ నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివద్దే లక్ష్యంగా ముందుకు సాగుతుందని రాము అన్నారు. అభివద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే కష్ణప్రసాద్ అన్నారు. తమ నియోజకవర్గంలో రోడ్ల సమస్య పరిష్కరించిన...ఎమ్మెల్యే రాముకు కష్ణప్రసాద్ ధన్యవాదాలను తెలిపారు. ముందుగా మండలంలోని వేమవరం గ్రామంలో రూ.20లక్షలతో నిర్మాణం పూర్తి చేసుకున్న రోడ్డును ఎమ్మెల్యేలు ప్రారంభించారు. అనంతరం గుడ్లవల్లేరు గూడూరు మండలాలను కలుపుతూ రూ.1.31కోట్లతో నిర్మించే వేమవరం - నాగారం బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యేలు రాము, కష్ణ ప్రసాద్ భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఏళ్లుగా అపరిష్కతంగా ఉన్న రోడ్ల సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యేలకు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన సభలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.... నియోజకవర్గంలోని గ్రామాల్లో రహదారుల అభివృద్ధికి రూ.11కోట్ల పంచాయతీ నిధులు మంజూరైనట్లు వెల్లడించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తాము పంపిన ప్రతిపాదనలను ఆమోదిస్తూ, గ్రామాల అభివృద్ధికి సహకరిస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నారని ఎమ్మెల్యే రాము అన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతత్వంలో నియోజకవర్గంలో దశాబ్దాలుగా పరిష్కతంగా ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నట్లు ఎమ్మెల్యే రాము చెప్పారు. ప్రజల మంచి కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పాలనలో మనందరం కలిసి నడుద్దామని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. గుడివాడ అభివృద్ధికి నాకు తోడుగా నిలుస్తున్న పొరుగు నియోజకవర్గాల శాసనసభ్యులు తనకు ఆత్మీయ మిత్రులైన వసంత కష్ణప్రసాద్, కుమార్ రాజాలకు ఎమ్మెల్యే రాము కతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే కాగిత కష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గత వైసిపి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి మచ్చుకైనా ఎక్కడా కనబడలేదని ఎద్దేవా చేశారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూనే, పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతత్వంలో గ్రామాలు ప్రగతి పథంలోకి పరుగులు తీస్తూ... రోడ్ల యొక్క రూపురేఖలు మారుతున్నాయన్నారు. మా నియోజకవర్గంలో ప్రజలు పడుతున్న రోడ్డు సమస్యను పరిష్కరించిన మిత్రుడు ఎమ్మెల్యే రాముకు ధన్యవాదాలు చెబుతున్నానని సభా వేదికగా ఎమ్మెల్యే కుమార్ రాజా అన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మండల టిడిపి అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరు రవి,గూడూరు మండలం ఈఇ చైర్మన్ పోతాన స్వామి,కూటమి నాయకులు చేకూరు జగన్మోహన్ రావు, అడుసుమిల్లి చిట్టిబాబు, మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం, కొడాలి రామరాజు, బెల్లంకొండ ఏడుకొండలు,కొండలమ్మ గుడి చైర్మన్ ఈడే మోహన్, కాగిత నరేంద్ర,నాగేశ్వరరావు, అట్లూరి శ్రీరామచంద్ర ప్రసాద్, కుప్పినేని శేషవాని,దివ్య చౌదరి, అడపా బాబి,రంగబాబు, పెన్నేరు రమేష్, బాలాజీ, శివ రాజేష్, అట్లూరి స్వరూప్, గ్రామ నాయకులు సర్పంచ్ మన్యం పద్మావతి, పార్టీ అధ్యక్షులు అంకాలరావు, కొండబాబు, మాధవ, అమీన్, గౌరీ, నరసింహారావు, నాగార్జున, కాగిత శ్రీను,ఆర్ అండ్ బి డీఈ రవి, ఏ.ఈ నాగేశ్వరరావు, పలువురు కూటమి శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం





## కార్మికులు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలి

## సంఘ నేతలు పీవీ రమణారెడ్డి, వై.శ్రీనివాసరావు

**విజయవాడ, డిసెంబర్ 10, మేజర్ న్యూస్ :** ప్రజా రవాణా శాఖలో కార్మికుల సంక్షేమం, సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణకు అనునిత్యం పరితపించే నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ (ఎన్‌ఎంయూ) ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన ఘనంగా నిర్వహించే ద్వితీయ రాష్ట్ర మహాసభలకు రాష్ట్రం నలుమూలల నుంచి కార్మికులు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని రాష్ట్ర సంఘ అధ్యక్షుడు పీవీ రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాసరావులు పిలుపునిచ్చారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో మహా సభలు జరుగుతాయని.. ఈ సభల్లో నూతన రాష్ట్ర కమిటీ ఎన్నికతో పాటు ప్రజా రవాణా శాఖ ఉద్యోగుల పదోన్నతులు, ఖాళీల భర్తీ, పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) అమలు, కొత్త బస్సుల కొనుగోలు, గతంలో రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌లో ఉన్న సర్వీసు నిబంధనలను ప్రజా రవాణా శాఖలో కొనసాగించడంతో పాటు మరో 23 అంశాలపై సుదీర్ఘంగా చర్చించి తీర్మానాలు చేసి ప్రభుత్వానికి నివేదించనున్నట్లు తెలిపారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ద్వితీయ మహా సభలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా, క్రీడల శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, విశిష్ట అతిథులుగా మంత్రివర్యులు కింజరాపు అచ్చంనాయుడు, పయ్యావుల కేశవ్, ప్రత్యేక అతిథులుగా పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్, శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహన్ రావు, ఏపీఎస్‌ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ప్రజా రవాణా శాఖ ఎండీ ద్వారకా తిరుమలరావు, గౌరవ ప్రజాప్రతినిధులు, ఏపీ జేఏసీ ఛైర్మన్ ఆలపాటి విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డీవీ రమణ తదితరులు పాల్గొంటారని రమణారెడ్డి, శ్రీనివాసరావు తెలిపారు. కార్మికులు మహా సభలను జయప్రదం చేయడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# కోటక్ సెక్యూరిటీస్ 2026 మార్కెట్ అవుట్‌లుక్ బలంగా ఈక్విటీలు..

## గ్లోబల్ అనిశ్చితిలోనూ బంగారం మెరుపు

**విజయవాడ, డిసెంబర్ 10, మేజర్ న్యూస్ :** కోటక్ సెక్యూరిటీస్ లిమిటెడ్ (కోటక్ నియో) ఈరోజు తన మార్కెట్ అవుట్‌లుక్ 2026ను ఆవిష్కరించింది. ఇది ప్రపంచ అనిశ్చితి ఉన్నప్పటికీ భారతీయ ఈక్విటీలు, కమాడిటీస్ పట్ల ఆశావాదాన్ని సూచిస్తుంది. ఈ నివేదిక స్థూల ధోరణులు, రంగ అవకాశాలు, ఇన్వెస్టర్లు రాబోయే సంవత్సరంలో అనుసరించాల్సిన కమాడిటీస్ అంచనాలను ప్రముఖంగా చాటిచెబుతుంది. ఈ సందర్భంగా కోటక్ సెక్యూరిటీస్ ఎండీ, సీఈఓ శ్రీపాల్ షా మాట్లాడుతూ 'ప్రపంచ సంక్షోభాల మధ్య భారతదేశం వృద్ధికి ఒక దీపస్తంభంగా ఉంది. ఈక్విటీల పట్ల మా దృక్పథం ఉత్తేజభరితంగా ఉంది, బలమైన ఆదాయ అంచనాలు, విధాన మద్దతు ద్వారా ఇది నడపబడుతుంది. 2026లో బంగారం సురక్షితమైన ఆస్తిగా తన ప్రకాశాన్ని నిలబెట్టుకుం టుందని భావించబడుతోంది. యువ ఇన్వెస్టర్ల నుండి పెరుగుతున్న భాగస్వామ్యంతో, మార్కెట్ లోతైన నిమ గ్నత, సంపద సృష్టికి సిద్ధంగా ఉంది' అని అన్నారు. 'తాజా సెబీ సర్వే ఫలితాల ప్రకారం కనీసం ఒక సెక్యూరిటీ మార్కెట్ ప్రోడక్ట్ గురించి 63 శాతం మందికి తెలిసినప్పటికీ, 9.5 శాతం కుటుంబాలు మాత్రమే చురుకుగా పెట్టుబడి పెడుతున్నాయి. దీని




అర్థం భారతదేశ ఈక్విటీ మార్కెట్ అపారమైన ఉపయోగించని సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఇన్వెస్ట్ చేయడాన్ని సమ్మిళతమైనదిగా, అందుబాటులో ఉండేదిగా చేయడానికి బ్రోకరేజ్ సంస్థలు నాయకత్వం వహించాలి' అని అన్నారు. కోటక్ సెక్యూరిటీస్ మార్కెట్ ఔట్‌లుక్ 2026 నివేదిక రాబోయే సంవత్సరానికి కీలక ధోరణులు, ప్రభావాన్ని వివరిస్తుంది.



## ఉచిత లీగల్ ఎయిడ్ సెల్ ప్రారంభం

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఇం టర్నేషనల్ హ్యూ మన్ రైట్స్ కమిషన్, దహించు అగ్ని ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్ సంయుక్తంగా ఉచిత లీగల్ - ఎయిడ్ సెల్ ప్రారంభించమని ఇంటర్నేషనల్ అంబాసిడర్ డా.కుందవరం రాజా నందన్ సంతోషం వ్యక్తం చేశారు. పేదలకు, పీడితూలకు న్యాయ సంబంధిత అవగాహన మార్గదర్శకత్వం, సహాయాన్ని అందించాలని లక్ష్యంతో ఏ ఉచిత లీగల్ ఎయిడ్ సెల్ ప్రారంభించామన్నారు. ఇంటర్నే షనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ - జెనీవా, దహించు అగ్ని ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్ సంయుక్తంగా ఉచిత లీగల్ ఎయిడ్ సెల్‌ను గాంధీనగర్ లోని ఓ హోటల్ లో ప్రారం భించారు. ఈ సం దర్భంగా ఇంటర్నేషనల్ అంబాసిడర్, ఇండియన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ నందన్ విజ్ఞాన్ మీడియాతో మాట్లాడుతూ తన 35 సంవత్సరాల పరిచర్యలో హృదయ వేదంతో నిండినవారు దోపిడీ వారు న్యాయానికి నోచుకోని అనేక మంది అభాగ్యలను తన జీవితంలో చూశానున్నారు. ఈ అనుభవాలు నా హృదయం తీవ్రంగా కదిలించాయన్నరూ. సమాజ శ్రేయస్సు కొరకు పేదలకు, పీడితులకు న్యాయ సంబంధిత అవగాహన మార్గదర్శకత్వం, సహాయాన్ని అందించాలని లక్ష్యంతో ఈ ఉచిత లీగల్ ఎయిడ్ సేల్ ప్రారంభించమన్నారు. న్యాయ సహాయం కోసం తమను సంప్రదించాల్సిన అధికారిక ఫోన్ నెంబర్ 8519969199 కు కాల్ చేయవచ్చునని తెలిపారు. సమాజ శ్రేయస్సు కొరకు తోడ్పడదలచిన డైనమిక్ లాయర్లందరిని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నామన్నారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని దహించు అగ్ని అంతర్జాతీయ సమస్త నిరుపేద సేవకులకు అనాథలకు, వృద్ధులకు లక్షల విలువైన బట్టలను బహుకరిస్తున్నామన్నారు. తమ జ్ఞానం, సేవల ద్వారా సమాజం అభ్యున్నతికి తోడ్పడదని డైనమిక్ లాయర్లందరిని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి క్రిస్టియన్ మైనార్టీ జనరల్ సెక్రెటరీ బెజ్జం సురేష్ బాబు, సునీల్, పది జిల్లాల నుండి సుమారు 100 మంది పాల్గొన్నారు.

## జాతీయ మహాసభలు జయప్రదం కోరుతూ పోస్టల్ ఆవిష్కరణ



**మొవ్వమేజర్ న్యూస్ :** సిఐటియు అఖిలభారత 18వ జాతీయ మహాసభలు డిసెంబర్ 31 నుంచి 2026 జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరగనున్నట్లు సిఐటియు జిల్లా వైస్ ఉపాధ్యక్షులు ఒడుగు గంగా ధర వరప్రసాద్ తెలిపారు. ఈ మహాసభల ప్రచారంలో భాగంగా బుధవారం మొవ్వ పి హెచ్ సి ఆవరణలో ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు,సిఐటియు నాయకుల తో కలిసి మహా సభ ల వాల్ పోస్టర్స్ ఆవిష్కరించి నారు.జనవరి 4 వ తేదీ న విశాఖ పట్నం లో లక్షలాది ఉద్యోగ, కార్మికుల తో జరిగే భారీ ప్రదర్శన, బహిరంగ సభ కు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు మేరుగు దేవామణి, కార్యదర్శి లంకపల్లి విజయలక్ష్మి, నాయకులు సువార్తరాణి,భూలక్ష్మి, పద్మ కుమారి,వెంకటేశ్వరమ్మ, రోజా పద్మ, అంగన్వాడీ నాయకులు గోపీ, లక్ష్మి,నాగమల్లి, చెన్నమ్మ, సుజ్ఞానమ్మ, సిఐటియు జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఒడుగు గంగాధరవర ప్రసాద్, మండల సిఐటియు కన్వీనర్,గ్రామ పంచాయతీ వర్కస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొడాలి శ్రీనివాసరావు సిఐటియు మండల నాయకులు చిగురుపల్లి సుబ్రహ్మణ్యం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.



## ఈసీ215 అరంగేట్రంతో కొత్త బెంచ్‌మార్క్‌ను నెలకొల్పిన వోల్వో కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్ ఇండియా

**విజయవాడ మేజర్ న్యూస్ :** దక్షిణాసియాలో అతి పెద్ద నిర్మాణ పరికరాల కార్యక్రమం ఎక్స్‌కాన్ 2025లో వోల్వో కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్ ఇండియా, దేశ మౌలిక సదుపాయాల పరిణామంలో మార్గదర్శకుడిగా తన స్థానాన్ని బలోపేతం చేసుకుంది. ప్రతి మలుపులో భరోసా అనే థీమ్‌కు అనుగుణంగా రూపొందించిన ప్రదర్శనలో భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న, భారతదేశ కేంద్రీకృత ఇంజనీరింగ్, స్థిరత్వం ఆధారిత పరిష్కారాలను హైలైట్ చేసింది. వోల్వో కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్ దేశ తదుపరి నిర్మాణ, మైనింగ్, మెటీరియల్-హ్యాండ్లింగ్ వృద్ధికి శక్తినిచ్చేలా రూపొందించిన ఉత్పత్తులు, సేవల సూట్‌ను ఆవిష్కరించింది. భారతదేశాన్ని హృదయ స్థానంలో ఉంచుకుని నిర్వహించిన ప్రదర్శనలో వైవిధ్యమైన, డిమాండ్ ఉన్న పని వాతావరణాల కోసం రూపొందించబడిన సరికొత్త ఈసీ215, మేడ్-ఇన్-భారత్ ఎక్స్‌కవేటర్ పనితీరును ప్రదర్శించారు. ఇది అత్యుత్తమ పనితీరు, ఇంధన సామర్థ్యం, విలువ, సమయ వ్యవధిని అందిస్తుంది.

## జైపూర్ లోకి ప్రవేశించిన బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్




**విజయవాడ మేజర్ న్యూస్ :** బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ జైపూర్‌లో వేగం పుంజుకుని.. మోటా ర్ క్రీడ, ఫ్యాషన్ల ఉన్నతమైన స్థాయి కూడలిగా మారింది. పరిమితిని అధిగ మించి, జైపూర్ ఎడి షన్ మోటార్ క్రీడలచే ప్రేరేపించబడిన డిజైన్, అందమైన పెర్ఫార్మెన్స్ వేర్, ఉత్సాహవంతమైన ఫ్యాషన్ ప్రదర్శనను అన్వేషించింది. ఇవి 'ఫ్యాషన్ తదు పరి ధోరణి'గా గుర్తించబడ్డాయి. వేగం, ఖచ్చితత్వంతో ముందుకు దూసు కుపోయాయి. ఫ్యాషన్ డిజైన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సహకారంతో, స్టైల్, పవర్ల అత్యంత వేగవంతమైన సర్క్యూట్ లోకి షోకేస్ రన్ వేని పునః ఊహిం చింది. ప్రముఖ డిజైనర్లు నమ్రత జోషిపుర, అభిషేక్ పాట్నిలు అత్యంత ఉ త్సాహవంతమైన మోటార్ కోర్ సౌందర్యాన్ని పునః వ్యాఖ్యానించారు, రేసింగ్ సంస్కృతిని స్టేట్మెంట్ ను చేసే ఫ్యాషన్‌గా మార్చారు. బాలీవుడ్ స్టార్ హర్నాజ్ సంధు రన్ వేని ఫినాలే షోస్టాపర్‌గా ఆధిపత్యం వహించారు. ర్యాప్ సెన్సేష న్ రఫ్తార్ షో సంచలనమైన ఉత్సాహంతో జత కలిసిన ఆకట్టుకునే పెర్ఫా ర్మెన్స్ తో ఆ నైట్ ను పూర్తి చేసారు. వేదికను లీనమయ్యే మోటార్ స్పోర్ట్ రంగంగా మార్చిన త్రీ-ల్యాప్ రన్ వే అనుభవంతో షో ప్రారంభమైంది.

## అక్రమ పొగాకు వాణిజ్యానికి వ్యతిరేకంగా తన నిబద్ధతను బలోపేతం చేసిన ఫిలిప్ మోరిస్ ఇండియా

**విజయవాడ మేజర్ న్యూస్ :** అక్రమ పొగాకు వ్యాపారం భారతదేశ ఆర్థికవ్యవస్థకు, ప్రజారోగ్యానికి పెరుగుతున్న ముప్పుగా మారింది. దీనికి అడ్డుకట్ట వేసేందుకు ఫిలిప్ మోరిస్ ఇండియాట్రేడింగ్ ప్రైవేట్ లిమిటెడ్ నిఘా ఆధారిత చర్య, వ్యూహాత్మక విధాన ఎంగేజ్‌మెంట్‌ను తీసుకురావడం ద్వారా ఈ సవాలును పరిష్కరించేందుకు తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. పారదర్శకత, అమలు, ప్రపంచంలోని ఉత్తమ పద్ధతులపై పరిశ్రమ-ప్రభుత్వ మధ్య చర్చలకు ఉత్ప్రేరకంగా, నిషిద్ధ సిగరెట్ల హాట్‌స్పాట్‌లను గుర్తించేందుకు, అక్రమ సిగరెట్ల విస్తృతిని అంచనా వేసేందుకు సంస్థ మార్కెట్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించుకుంటోంది. ఈ ప్రయత్నాలు సప్లయ్ చైన్ సమగ్రతను కాపాడటం, అక్రమ సిగరెట్ల ప్రవాహాన్ని అరికట్టడంలో జాతీయ ప్రాధాన్యతలకు మద్దతు ఇవ్వడంలో ఫిలిప్ మోరిస్ ఇండియా నిబద్ధతను నొక్కి చెబుతున్నాయి.

## సిఇఎస్ 2026లో డిఎక్స్ విజన్‌ను ప్రకటిస్తోన్న శాంసంగ్

**విజయవాడ మేజర్ న్యూస్ :** వచ్చే నెల 5న ది ఫస్ట్ లుక్ ఈవెంట్లో తన డిఎక్స్ (డివైస్ ఎక్స్పీరియెన్స్) విభాగానికి సంబంధించిన 2026 విజన్ ను శాంసంగ్ వెల్లడించనుంది. లాస్వేగాస్ లోని విన్ లాటూర్ బాల్ రూంలో జరిగే ఈ కార్యక్రమంలో డిఎక్స్ విభాగం సీఈఓ అండ్ హెడ్ టిఎం రో ముఖ్య ప్రసంగకర్తగా ఉంటారు. ఈ ఈవెంట్ సామ్సంగ్ న్యూస్ రూమ్, సామ్సంగ్ యూట్యూబ్ చానల్, సామ్సంగ్ టీవీ ప్లస్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. జనవరి 7 వరకు విన్ లాస్ వెగాస్లో సామ్సంగ్ ప్రత్యేక ప్రదర్శనలో మరిన్ని ఈవెంట్స్, ప్రదర్శనలు జరుగుతాయి.

## ప్రజలపై కూటమి ప్రభుత్వం పన్నుల భారం మోపుతోంది

**సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయ సత్యబాబు**



**విజయవాడ కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** ప్రస్తుత కూటమి పాలక పక్షం నగర ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతోందని, ఇల్లు లేని పేదలను మోసగిస్తోందని సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయ సత్యబాబు ఆరోపించారు. నగర అభివృద్ధిని అడ్డుకుంటూ, నిధులు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ముఖ్యంగా, స్వతంత్ర సమరయోధురాలు చిట్యాల ఐలమ్మ పేరుతో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ హాలు, కళ్యాణ మండపం బోర్డులను రాష్ట్ర ప్రభుత్వం తొలగించడం, స్వతంత్ర సమరయోధులను అవమానించడమేనని ఈ అంశంపై కౌన్సిల్‌లో చర్చ జరిగిందని తెలిపారు. అలాగే, విజయవాడ నగరంలో జరుగుతున్న ఇళ్ల కూల్చివేతల విషయంలో, జోజీనగర్‌లోని 42 కుటుంబాల ఇళ్లను కూల్చేందుకు భూకబ్జాదారులు, దొంగ సొసైటీలకు కూటమి ప్రభుత్వం మద్దతు ఇవ్వడం అన్యాయమని అన్నారు. ఈ బాధితులకు న్యాయం చేయాలని కౌన్సిల్‌లో సీపీఎం పక్షాన డిమాండ్ చేసినట్లు తెలిపారు. జగనన్న కాలనీలు, టిడ్కో ఇల్లు, జేఎన్ఎన్యూఆర్ఎం ఇళ్ల విషయంలో కూడా ప్రజలు మోసపోయారని, లక్ష రూపాయల వరకు చెల్లించినా ఎనిమిదేళ్లు అవుతున్న ఇళ్లు ఇవ్వకుండా మోసం చేశారని, అలాగే రూ. 35 వేలు కట్టించుకున్న జగనన్న ఇళ్లకు కూడా ఐదేళ్లయినా ఒక్కరికి కూడా ఇల్లు ఇవ్వలేదని విమర్శించారు. జేఎన్ఎన్యూఆర్ఎం ఇళ్లను అక్రమార్కులు, బ్రోకర్లు పేదల దగ్గర అన్యాయంగా వసూలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

## ఆర్ఎంపీలకు అవగాహన సదస్సు నిర్వహించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.పి యుగంధర్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం యొక్క సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.పి యుగంధర్ ఆధ్వర్యంలో జిల్లాలో గల అందరు ఆర్ఎంపీలకు అవగాహన మీటింగ్ ఏర్పాటు చేశారు.ప్రథమ చికిత్స కేంద్రాల్లో చేయ దగినవి, చేయకూడనివి వివరించారు. ప్రథమ చికిత్స కేంద్రంలో కేవలం ప్రథమ చికిత్స మాత్ర మే చేయాలని, ఎటువంటి ఇంజక్షన్లు చేయరాదని ఐ. వి. ఫ్లూయిడ్స్ ఎక్కిం చరాదని,, రోగులను చేర్చుకొని ఎటువంటి చికిత్స చేయరాదని ఎటువంటి మందులను ప్రిస్క్రైబ్ చేయరాదని హెచ్చరించారు. అలాగే ఈ సమావేశంలో ఇటీవల వెలుగు చూసిన స్క్రబ్ టైపస్ వ్యాధి గురించి అందరు ఆర్ఎంపీలకు అవగాహన కల్పించారు. స్క్రబ్ టైపస్ యొక్క వ్యాధికారక పురుగు, వ్యాధి లక్షణాలు, గుర్తులు, వ్యాధి పరీక్షలు మున్నగు విషయముల మీద కులం కషంగా అవగాహన కల్పించినారు, ఈ స్క్రబ్ టైపస్ వ్యాధిపై జిల్లా వైద్య ఆ రోగ్యశాఖ అధికారి వారు స్వయంగా రచించి స్వరపరిచిన గేయాన్ని వినిపిం చి ఈ గేయాన్ని ప్రజలకు చేరేలా కృషి చేయాలని ప్రజలకు ఈ వ్యాధి పట్ల అవగాహన కల్పించాలని కోరారు., ఈ గేయాన్ని ఫీల్డ్ లెవెల్ వరకూ వెళ్ళేలా చూసి ప్రజలందరూ అవగాహన పొందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

## పోర్టు ద్వారా మచిలీపట్నానికి అంతర్జాతీయ గుర్తింపు

**పోర్టుతో అనేక ఉపాధి,ఉద్యోగ అవకాశాలు**

**ఎస్సీ,ఎస్టి ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు**



**మచిలీపట్నం రూరల్ మేజర్ న్యూస్ :** బందరు పోర్టు నిర్మాణం ద్వారా మచిలీపట్నానికి అంతర్జాతీయ గుర్తింపు రానున్నదని ఎస్సీ,ఎస్టి ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు పేర్కొన్నారు. నిర్మాణంలో ఉన్న ఉన్న బందరు నౌకాశ్రయం ను సురేష్ బాబు బుధవారం సందర్శించారు.ఇంజనీర్ ఆనగాని ప్రదీప్ ను అడిగి పోర్టు నిర్మాణ పనుల వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ ప్రపంచ వాణిజ్యంలో పోర్టులు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. బంద రుపోర్టు నిర్మాణం పూర్తి అయితే నిరుద్యోగులకు అనేక ఉపాధి,ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు.పోర్టు ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మెరుగుపడడంతో పాటు జిడిపి,పెరుగుతుందన్నారు.పోర్టులురాష్ట్ర ఆదాయాన్ని పెంచడంతోపాటు పెట్టుబడులు వచ్చే అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.పోర్టు నిర్మాణ పనులు మరింత వేగంగా జరిగేలా చూడాలని అధికారులను సురేష్ బాబు కోరారు.ఈ కార్యక్రమంలో ఎం. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిల్ ఆమోదం పొందిన అంశాలు కూటమి రద్దు చేయడం దుర్మార్గం



**బిసి మహిళ ఐలమ్మ పేరు కల్యాణ మండపానికి పెడితే టీడీపీ సభ్యులు అడ్డుకోవడం దుర్మార్గం**

**కౌన్సిల్ లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపాం**

**మేయర్ రాయన భాగ్యలక్ష్మి**

**విజయవాడ కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** కౌన్సిల్‌లో ఆమోదం పొందిన అంశాలను ప్రభుత్వం ద్వారా రద్దు చేయించడం దారుణమని మేయర్ రాయన భాగ్యలక్ష్మి విమర్శించారు. బీసీ మహిళ ఐలమ్మ పేరును కళ్యాణ మండపానికి పెడితే తొలగించి తమకు నచ్చిన పేరును పెట్టుకోవడం పట్ల ఆమె తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది ఒక బీసీ రజక మహిళకు జరిగిన తీవ్ర అన్యాయంగా పరిగణిస్తూ కౌన్సిల్ రూలింగ్ ఇచ్చిందని ఆమె కమీషనర్ దృష్టికి తెచ్చారు. కౌన్సిల్ సమావేశం అనంతరం మేయర్ రాయన భాగ్యలక్ష్మి మీడియాతో మాట్లాడుతూ, ప్రస్తుత ప్రభుత్వ వైఖరిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా, గత కౌన్సిల్‌లో ఆమోదించిన చిట్యాల ఐలమ్మ పేరును కళ్యాణ మండపానికి పెట్టే విషయంలో జరిగిన పరిణామాలపై ఆమె మాట్లాడారు. గత కౌన్సిల్‌లో, కౌన్సిలర్ మల్లేశ్వరి చొరవతో నిర్మించిన రజక కళ్యాణ మండపానికి చిట్యాల ఐలమ్మ పేరును తీర్మానం చేసి, ఆమోదం పొంది బోర్డు కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అయితే, ఇప్పుడున్న ప్రభుత్వం, అధికారులు ఆమోదించిన ఈ పేరును గానీ, ఇతర పనులను గానీ మళ్లీ గవర్నమెంట్‌కు పంపించి రద్దు చేయిస్తున్నారని మేయర్ ఆరోపించారు. ఒకసారి కౌన్సిల్‌లో ఆమోదం పొందిన అంశాలను రద్దు చేసి, తమకు నచ్చిన పేర్లు ప్రతిపాదించడం సరికాదని, ఇది కౌన్సిల్, కార్పొరేషన్ యొక్క విలువను తగ్గించే చర్య అని ఆమె విమర్శించారు. ఇది ఒక బీసీ మహిళ, రజక మహిళకు జరుగుతున్న అన్యాయంగా భావించి, ఈ విషయంపై కమిషనర్‌కు తెలియజేసినట్లు చెప్పారు. ప్రభుత్వానికి రద్దు కోసం పంపిన ఈ అంశంపై ఇంకా తుది నిర్ణయం కార్పొరేషన్‌కు రాలేదని, తక్షణమే చిట్యాల ఐలమ్మ పేరును కళ్యాణ మండపానికి పెట్టాలని కౌన్సిల్ రూలింగ్ చేసి, కమిషనర్‌కు తెలియజేసినట్లు మేయర్ స్పష్టం చేశారు. మెడికల్ కాలేజీల అంశంపై మాట్లాడుతూ, కౌన్సిల్‌లో 88కె కింద మెడికల్ కాలేజీలు, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అనే రెండు అంశాలను చర్చ కోసం ముందుకు తీసుకువచ్చినట్లు తెలిపారు. గతంలో 2014-2019 మధ్య చంద్రబాబు నాయుడు నాలుగు మెడికల్ కాలేజీలకు పర్మిషన్ పెట్టుకున్నప్పటికీ, ఐదేళ్లలో వాటిని తేలేకపోయారని విమర్శించారు. అయితే, 2019-2024 మధ్య జగన్ మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్‌కు 17 మెడికల్ కాలేజీలు తీసుకురాగా, అందులో ఐదు పూర్తిగా నిర్మాణం పూర్తి చేసుకొని పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ మెడికల్ కాలేజీలలో మెరిట్ స్టూడెంట్‌లు ఉచితంగా సీట్లు తెచ్చుకొని, చదువుకుంటున్నారని, పీజీకి కూడా కొన్ని సీట్లు వచ్చాయని వివరించారు.

# అవినీతి మయంగా వీఎంసీ

**మేయర్ వైసీపీ ఏజెంట్‌గా బెదిరిస్తున్నారు**

**కౌన్సిల్ టీడీపీ సభ్యుల మైక్ కట్ చేయడం దుర్మార్గం**

**టీడీపీ ఫ్లోర్ లీడర్ నెలిబండ్ల బాలస్వామి**



**విజయవాడ కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** కౌన్సిల్ తో సంబంధం లేకుండా ప్రతి అంశాన్ని స్టాండింగ్ కమిటీలో పెట్టి, డబ్బులు తీసుకుని స్టాండింగ్ కౌన్సిల్‌లో రాజముద్ర వేస్తున్నారని టీడీపీ ఫ్లోర్ లీడర్ నెలిబండ్ల బాలస్వామి విమర్శించారు. మేయర్ ప్రెసైడింగ్ ఆఫీసర్‌గా పార్టీలకు అతీతంగా వ్యవహరించాల్సింది పోయి, వైసీపీ ఏజెంట్‌లాగా అధికారులను, కార్పొరేటర్లను బ్లాక్ మెయిల్ ధోరణితో బెదిరిస్తున్నారని ఆరోపించారు. దివంగత వంగవీటి మోహన రంగా, నందమూరి తారకరామారావు విగ్రహాల ప్రతిపాదన విషయంలో కౌన్సిల్ నిర్లక్ష్యం వహించిందని, వంగవీటి మోహన రంగా విగ్రహ ప్రతిపాదనను కౌన్సిల్ సమావేశాల్లో పెట్టకుండా తొక్కిపెట్టి, స్పోర్ట్స్ కమిటీకి పంపించారని బాలస్వామి మండిపడ్డారు. అదేవిధంగా విజయవాడ నగరపాలక సంస్థ (వీఎంసీ) అవినీతిమయంగా మారిందని నెలిబండ్ల బాలస్వామి తీవ్ర ఆరోపణలు చేశారు. స్టాండింగ్ కమిటీలో ఆరుగురు సభ్యులు వైసీపీకి చెందినవారు ఉండటం వల్ల, ప్రతి విషయాన్ని స్టాండింగ్ కమిటీలో పెట్టి, డబ్బులు తీసుకుని స్టాండింగ్ కౌన్సిల్‌లో రాజముద్ర వేస్తున్నారని విమర్శించారు. రోడ్లు, పార్కింగ్ స్థలాల విషయంలో కూడా ఇదే విధంగా జరుగుతోందని, తమ బలాన్ని అడ్డుపెట్టుకుని స్టాండింగ్ కౌన్సిల్‌ను 'అవినీతి కౌన్సిల్‌గా' మార్చారని ఆయన ఆరోపించారు. రిటైనింగ్ వాల్స్, కనకదుర్గమ్మ ఫ్లైఓవర్ వంటి తెలుగుదేశం ప్రభుత్వం ప్రారంభించిన పనులను కూడా తామే చేశామని వైసీపీ నాయకులు అబద్ధాలు చెప్తున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా, మేయర్ ప్రెసైడింగ్ ఆఫీసర్‌గా పార్టీలకు అతీతంగా వ్యవహరించాల్సింది పోయి, వైసీపీ ఏజెంట్‌లాగా అధికారులను, కార్పొరేటర్లను బ్లాక్ మెయిల్ ధోరణితో బెదిరిస్తున్నారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డిని లక్ష కోట్ల అవినీతిపరుడిగా, 32 ఈడీ కేసుల్లో ఉన్న నాయకుడిగా పేర్కొంటూ, ఆయన అధికారం ఇంకా ఉందని భ్రమలో ఉన్నందుకే ప్రజలు వైసీపీకి కేవలం 11 సీట్లు ఇచ్చారని ఎద్దేవా చేశారు. అంతేకాక రాజశేఖర రెడ్డి విగ్రహాలకు లేని నిబంధనలు రంగా విగ్రహానికి అడ్డు వస్తున్నాయా అని ప్రశ్నించారు. కౌన్సిల్ హక్కులను హరించే విధంగా మేయర్ వ్యవహరిస్తున్నారని, పర్సంటేజీలకు అలవాటు పడి డబ్బులు వచ్చే అంశాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని, 88కె ప్రతిపాదనలు తీసుకొచ్చి సబ్జెక్టులను డైవర్ట్ చేస్తున్నారని పేర్కొన్నారు. టీడీపీ కార్పొరేటర్లకు మాట్లాడే అవకాశం ఇవ్వకుండా మైకులు కట్ చేస్తున్నారని, బెదిరిస్తున్నారని ఆరోపిస్తూ, వైసీపీ ఇక అధికారంలోకి రాదని, ఆ పార్టీ నాశనమైపోయిందని ఆయన మండిపడ్డారు.

# అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం



**మొవ్వ మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన మొవ్వ వి.ఎస్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో బుధవారం "అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్స పొలిటికల్ సైన్స్ విభాగం లెక్చరర్ డాక్టర్ ఎం. సుందర రావు ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.మాధవి అధ్య క్షతన ఒక సదస్సు జరిగింది. ఈ కార్యక్ర మంలో కళాశాల పొలిటికల్ సైన్స్ లెక్చరర్ డాక్టర్ ఎం సుందర రావు మాట్లాడుతూ మానవ హక్కుల దినోత్సవాన్ని అంతర్జాతీయ సమాజం ప్రతి సంవత్సరం డిసెంబర్ 10న జరుపుకుంటున్నామన్నారు. ఇది 1948లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ మానవ హక్కుల సార్వత్రిక ప్రకటనను ఆమోదించిన రోజును గుర్తుచేస్తుందన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 10ని మానవ హక్కుల దినోత్సవంగా స్వీకరించమని అన్ని రాష్ట్రాలు ఆసక్తిగల సంస్థలను ఆహ్వానిస్తూ అసెంబ్లీ 423 (వి) తీర్మానాన్ని ఆమోదించిన తర్వాత, 1950 నుంచి మానవ హక్కుల దినోత్సవం అధికారికంగా ప్రారంభమైందన్నారు.జనరల్ అసెంబ్లీ డిక్లరేషన్‌ను ఆమోదించినప్పుడు, దీనిని "అన్ని దేశాలకు సాధించిన సాధారణ ప్రమాణం"గా ప్రకటించారు, మానవ హక్కుల సార్వత్రిక ప్రకటన మనందరికీ అర్హత కలిగిన విస్తృత శ్రేణి ప్రాథమిక హక్కులు, స్వేచ్ఛలను నిర్దేశిస్తుంది. ఇది జాతీయత, నివాస స్థలం, లింగం, జాతీయ లేదా జాతి మూలం, మతం, భాష లేదా ఏదైనా ఇతర హోదా ఆధారంగా తేడా లేకుండా ప్రతిచోటా ప్రతి వ్యక్తి హక్కులకు హామీ ఇస్తుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ డాక్టర్ ఎస్.మాధవి మాట్లాడుతూ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులు మనకు రాజ్యాంగం ద్వారా ఇవ్వబడ్డాయని ప్రతి ఒక్కరూ వాటిని ప్రచారం జీవించాలని తెలియజేశారు. కళాశాల ఎకనామిక్స్ లెక్చరర్ డాక్టర్ జి సురేష్ బాబు మాట్లాడుతూ అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం అనేది ప్రతి పౌరుడికి స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం ఇవన్నీ ప్రతి దేశంలో అమలు అవడానికి రాజనీతి తత్వవేత్తల యొక్క అభిప్రాయాలు ద్వారానే సమాజంలో మార్పులు రావడానికి దోహదపడ్డాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కేర్ మంజుల, కెప్టెన్ ఆర్. వెంకయ్య, డాక్టర్ ఎల్ కృష్ణారావు, ఎస్ సత్యనారాయణమూర్తి, డాక్టర్ కృష్ణమోహన్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సిపిఆర్‌పై కెయూలో శిక్షణ...

## ఐఎంఎ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** అత్యవసర సమయంలో ప్రథమ చికిత్స చేసే విధంగా విద్యార్థులు సిద్ధం కావాలని ఉపకులపతి ఆచార్య కె. రాంజీ అభిలషించారు. బుధవారం ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యములో ఇండియన్ మెడికల్ అసోసియేషన్, సత్యసాయి సేవా సమితి సౌజన్యం తో హృదయ శ్వాసకోశ పునరుజ్జీవనం పై శిక్షణా కార్యక్రమం, వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భముగా నిర్వహించిన ప్రారంభ సభలో ఆయన మాట్లాడుతూ హృదయశ్వాసకోస పునరుజ్జీవనం పై శిక్షణా కార్యక్రమాలు అవసరమన్నారు.

కార్యక్రమంలో మచిలీపట్నం యూనిట్ ఐఎంఎ అధ్యక్షులు డా కె. శివప్రసాద్, సత్యసాయి సేవా సమితి అధ్యక్షులు ఆంజనేయకుమార్ లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివప్రసాద్ ప్రెసిడెంట్, డాక్టర్ పూర్ణచంద్ర రావు సెక్రెటరీ, డాక్టర్లు ఫణి కుమార్ వైస్ ప్రెసిడెంట్,కేశవ కృష్ణ వైస్ ప్రెసిడెంట్ సుబ్బారావు జనరల్ ఫిజీషియన్, ఆదిత్య మూర్తి జనరల్ ఫిజీషియన్ వీరేంద్రనాథ్ జనరల్ ఫిజీషియన్ పవన్ గ్యాస్ట్రోఎంట్రాలజీ కిరణ్ డెంటల్ సర్జన్ రామకృష్ణ డెంటల్ సర్జన్ నిఖిల ఈ ఎన్ టి సర్జన్ శ్రీదుర్గ గైనకాలజిస్ట్ వాణి కుసుమ గైనకాలజిస్ట్ తేజ నవీన్ ఫిజీషియన్ ఎన్ ఎస్ ఎస్ విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎం శ్రావణి, ప్రోగ్రామ్ అధికారులు డా. రవి, డా. శేషారెడ్డి, డా. సల్మా, సహాయ ఆచార్యులు దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

# మానవ హక్కుల పరిరక్షణకు న్యాయస్థానాలు అండగా ఉన్నాయి

## కృష్ణాజిల్లా న్యాయ సేవధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి రామకృష్ణయ్య

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకుని బుధవారం మచిలీపట్నం లేడీ యాంప్తిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జిల్లా న్యాయశాఖ, ఎన్ఎస్ఎస్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు, విద్యార్థులు తో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి రామకృష్ణయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రసాదించిన మానవ హక్కుల పరిరక్షణ కోసం న్యాయస్థానాలు దేశవ్యాప్తంగా పనిచేస్తున్నాయని అన్నారు. జిల్లా స్థాయిలో జిల్లా జడ్జి హోదా కలిగిన అధికారి మానవ హక్కుల కోర్టుకు న్యాయమూర్తిగాను,రాష్ట్రస్థాయిలో హైకోర్టు జడ్జి హోదా కలిగిన న్యాయమూర్తి జాతీయ స్థాయిలో, సుప్రీంకోర్టు హోదా కలిగిన న్యాయమూర్తులు మానవ హక్కుల కోర్టుకు చైర్మన్లు గా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఎక్కడైనా పోలీస్ స్టేషన్లో గాని ఇతర ప్రాంతాల్లో గాని పౌరులు హక్కులకు భంగం కలిగినప్పుడు తగిన ఆధారాలతో మానవ హక్కుల కోర్టు ఆశ్రయించవచ్చని అన్నారు.ఏ విధమైన కోర్టు ఫీజులు లేకుండా తగిన పరిహారం పొందే అవకాశం ఉందని తెలియజేశారు.ప్రతి




పౌరుడు భారత రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు బాధ్యతలు తెలుసుకోవాలని అన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ పి.లక్ష్మి మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్థులు తమ విద్యార్థి దశనుండే చట్టాలు పట్ల అవగాహన పెంచుకోవాలని అన్నారు.తొలుత న్యాయమూర్తి లేడీ యాంప్తిల్ కళాశాల నుండి మానవ హక్కుల పరిరక్షణ తెలియజేస్తూ విద్యార్థినిలు అధ్యాపకులతో ర్యాలీని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలొ ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి లంకిశెట్టి హరనాథ్ బాబు. అధ్యాపకులు సుందర లక్ష్మి, విజయశ్రీ,మృదుల,రత్న,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమార్కుల గుండెల్లో గుచ్చుకు పోతున్న ప్రజా దర్బార్



**నాగాయలంక డిసెంబర్ 10 మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుంది. ఎన్నో సంవత్సరములు గా పరిష్కారం కానీ సమస్యలు పరిష్కార మార్గాలు ప్రజా దర్బార్ ద్వారా పరిష్కార మగుచున్నవి. బుధవారం నాగాయలంక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో గౌరవ శాసనసభ్యులు డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ప్రజా దర్బార్ కార్యక్రమానికి స్థానిక సమస్యలు ప్రజా సమస్యలు రోడ్లు మురిగినీటి సమస్యలు అవినీతి అక్రమాలు వివిధ రకాలైన సమస్యలపై మండలంలోని 22 గ్రామ పంచాయతీల నుండి ప్రజలు విశేష సంఖ్యలో పాల్గొనినారు తీర ప్రాంత గ్రామమైన నాగాయలంకలో రోడ్ల సమస్యపై, గవర్నమెంట్ భూములు ఆక్రమణలపై ప్రధాన రహదారులు ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న ట్రాఫిక్ వారికి అంతరాయం కలగజేయుచు, పాదచారులతో గొడవలు పడుతూ గ్రామంలో విచ్చలవిడిగా రొయ్యలు పీతలు చేపలు మాంసము కోత మిషన్లు పెట్టి సమీప నివాస ప్రాంత వాసులకు ఇబ్బందులు కలగజేయుచున్న నదీ జలాలు కలుషితము చేయుచున్న కరగట్ట భూములు తొలగించి ఆక్రమణలు గురి చేయుచున్న వ్యవసాయ భూములు లలో పేర్లు మార్పుల చేయుటకు అడంగల్ లో పేర్లు నమోదు చేయుటకు గ్రామాలలోని ట్రాఫిక్ అంతరాయం కలిగించు అక్రమార్కుల పైన గవర్నమెంట్ భూములు ఆక్రమించి విక్రయించుతున్న వారికి సహకరించుచున్న పేర్లు మార్పు చేయుచున్న వారిపైన నివాస గృహాల సమీపంలో వ్యర్థాలను కాల్చి కాలుష్యం చేయొచ్చు సమీప ప్రాంత ప్రజలకు జ్వరం నీరసం ఒళ్ళు నొప్పులు రకరకాల బాధల కలుగుట వల్ల స్మశాన భూములు ఆక్రమించి వాటిని త్రవ్వించి వేంచర్లు వెయ్యటపైన డ్వాక్రా సంఘ సభ్యులకు పనితీరుపైన పనికి ఆహార పథకం కింద పనిచేయు విషయము పైన మన అవనిగడ్డ శాసనసభ్యులు ఉదయం 10 గం సమయం నుండి 12 గంటల 30 నిమిషాల వరకు వచ్చిన ప్రతి అర్జీ చూసి క్షుణ్ణంగా పరిశీలించి వాటిపైన విచారణ నియమిత్వం సంధిత శాఖ అధికారులు పిలిపించి మాట్లాడి దిశా దశ మార్గ నిర్దేశం చేసినారు ప్రతిష్టాత్మక ముగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో సమస్యలను అవనిగడ్డ నియోజకవర్గ ప్రత్యేక అధికారి పి సాయిబాబుతో కలిసి నాగయలంక మండల తాసిల్దార్ సిహెచ్. వీరాంజనేయ ప్రసాద్, వివిధ శాఖ అధికారులకు సమస్యలను పరిష్కారం చేసి వెంటనే చర్యలు తీసుకోమని ఆదేశించడం జరిగినది. ఈరోజు మానవ హక్కుల పరిరక్షణ దినోత్సవం సందర్భంగా మానవ హక్కుల కోసం ప్రతి ఒక్కరూ ప్రజాసేవ చేయడం మానవ హక్కుల లో ఒక భాగం, ప్రశ్నించడం ఒక భాగం ఈరోజున ప్రజా దర్బార్ ఏర్పాటు చేసి ప్రజా సమస్యలను ఆలకించి మన శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ ప్రజా సేవకు ప్రజా దర్బార్ ద్వారా వివిధ రకాల పరిష్కారం కానీ గతంలో శ్రద్ధ చూపని, విచారించని వాటిపై విచారణ కోరితే సరి అయిన సమాధానం తెలియపరచకుండా ముగించిన అర్జీలపై పరిష్కార మార్గాలు చూపడం. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ కెఎం చంద్రశేఖర్ ఆర్ అండ్ బి డిఈఈ బి.బి ఎస్.గణపతి ఏఈలు విద్యుత్ శాఖ అధికారి ఏడుకొండలు, పంచాయతీరాజ్ ఏఈ వి విజయ్ కుమార్ హార్టికల్చరల్ ఆఫీసర్ యన్.రమేష్ వెటర్నరీ డాక్టర్, మండలంలోని 22,గ్రామపంచాయతీలకు సంబంధించిన పంచాయతీ కార్యదర్శులు నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయ సిబ్బంది పాల్గొనినారు.మండల పరిషత్ కార్యాలయం అధికారులు సిబ్బంది ఏర్పాట్లు పర్యవేక్షించారు.



## ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న జనసేన ఇంచార్జ్ అక్కల గాంధీ

ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ : ఇబ్రహీంపట్నం మండలంలో ఘనంగా" గ్రాండ్ క్రిస్మస్" వేడుకలు లో పాలుగోన్న అక్కల రామ మోహన్ రావు (గాంధీ) ఇన్ ఛార్జ్ మైలవరం నియోజకవర్గం జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిఇబ్రహీంపట్నం మండలం పాస్టర్స్ ఫెలోషిప్ వారు కొండపల్లి లో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమం లో మొగులూరి ఎలీషా, పాత్రాజు, జాన్బాబు, ఇమ్మనుయేలు, సంఘ పెద్దలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కుచిపూడి జతిస్వరము ప్రదర్శించిన నాగ మనోజ్ఞ



**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** బాలోత్సవం2025లో భాగంగా విజయవాడ మొగల్ రాజపురం సిద్ధార్థ కళాశాలలో జరిగిన క్లాసికల్ డాన్స్ జూనియర్స్ విభాగంలో, విజయవాడ శ్రీ లాస్య కూచిపూడి ఆర్ట్స్ అకాడమీకి చెందిన శ్రీ చైతన్య టెక్నో స్కూల్,నున్న 6వ తరగతి విద్యార్థిని మందడపు నాగ మనోజ్ఞ అద్భుతమైన కుచిపూడి జతిస్వరము ప్రదర్శించారు. 8వ అమరావతి బాలోత్సవంలో వివిధ జిల్లాల నుంచి వేలాది మంది విద్యార్థులు పాల్గొంటున్నారు.

## ప్రతి ఒక్కరూ ఆత్మగౌరవంతో జీవించడమే నిజమైన మానవ హక్కు



**పామర్రు మేజర్ న్యూస్ :** కుల,మత,వర్గ బేధాలు లేకుండా ప్రతి ఒక్కరూ ఆత్మగౌరవం తో జీవించడమే నిజమైన మానవ హక్కు అని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడు తూ స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం... ఇవే మన సమాజానికి పునాదులని పేర్కొన్నారు. పామర్రు నియోజకవర్గంలోని ప్రతి సామాన్యుడి హక్కులకు భంగం కలగకుండా, వారికి న్యాయం జరిగేలా చూడటమే తన ప్రథమ కర్తవ్యమని పేర్కొంటూ అణగారిన వర్గాల అభ్యున్నతికి, హక్కుల పరిరక్షణకు ఎల్లప్పుడూ అందరం కట్టుబడి ఉందామని పిలుపునిచ్చారు.

## మండలి వెంకట కృష్ణారావుకు నివాళులర్పించిన కోడూరు మండలం ఇరిగేషన్ ఎనామర్లు



**కోడూరు మేజర్ న్యూస్ :** కోడూరు ప్రధాన సెంటర్ లో గల మండలి వెంకటకృష్ణారావు విగ్రహం వద్ద బుధవారం కోడూరు మండలం ఇరిగేషన్ ఎనామర్లు చందు రామాంజనేయులు, చిమటూరు సంసోన్, దావు రామకృష్ణ ఆధ్వర్యంలో మండలి వెంకటకృష్ణారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దివిసీమ ప్రాంత ప్రజలకు మండలి వెంకట కృష్ణారావు చేసిన కృషిని గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెట్రోపాలిటీన్ ముందు హాజరైన ఎమ్మార్పీఎస్ నాయకులు



**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** మండలంలోని కేతనకొండ గ్రామంలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాలు మేరకు, ఎస్సీ వర్గీకరణ చెయ్యాలనే డిమాండ్ తో ఎన్ హెచ్ 65 విజయవాడ –హైదరాబాద్ రహదారిని ఇబ్రహీంపట్నం మండలం కేతానకొండ గ్రామంలో రహదారి దిగ్బంధం చేసి. టైర్ లను పెట్రోల్‌తో కాల్చి నిరసన వ్యక్తం చేసిన కేసులో బుధవారం అనగా బుధవారం విజయవాడ మెట్రోపాలిటీన్ మేజిస్టేట్ ముందు హాజరైన ఎమ్మార్పీఎస్ నాయకులు మొండితోక విజయ్ మాదిగ. యంగ్రతి కోటేశ్వరరావు మాదిగ. బంకా రాజు మాదిగ.మొగులూరి కిరణ్ మాదిగ.కాటారపు ఏసురత్నం మాదిగ హాజరు అయ్యారు,తదుపరి వాయిదా జనవరి 6వా తారీకు వెయ్యటం జరిగినది

## కొండపల్లి బొమ్మల కళాకారులను ఆదుకోండి జనసేన



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, జనసేన పార్టీ పీఏసీ సభ్యులు పసుపులేటి హరిప్రసాద్‌ని మైలవరం జనసేన ఇంచార్జి అక్కల గాంధీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా కొండపల్లి బొమ్మల ప్రాముఖ్యత గురించికళాకారుల నైపుణ్యత గురించికళాకారులు పడుతున్న ఇబ్బందు ల గురించిబొమ్మలకు కావాల్సిన కలపగురిం చికళాకారులకు రావాల్సిన ప్రోత్సాహలు గురించికళాకారుల అవార్డుల గురించి వారితో చర్చించి వారిని కొండపల్లి రావాలని ఆహ్వానించడం జరిగింది.వారు త్వరలోనే కొండపల్లి బొమ్మల కళాకారుల తో ఒక సభ ఏర్పాటు చేసి వారితో ముఖాముఖీ కార్యక్రమం చేపడతానని తెలియచేసారు.ఈ కార్యక్రమం లో కొండపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు చెరుకుమల్లి సురేష్, కో ఆప్షన్ సభ్యులు యర్రంశెట్టి నాని, రమేష్, మహేష్ పాల్గొన్నారు.

## ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యానికి శక్తినిస్తోన్న అమెజాన్




**విజయవాడ మేజర్ న్యూస్ :** అమెజాన్ స్మభవ్ సమ్మిట్ ఆరవ ఎడిషన్‌లో కీస్టోన్ స్ట్రాటజీ విడుదల చేసిన ఆర్థిక ప్రభావ నివేదిక, 2010 నుండి భారతదేశంలో అమెజాన్ చేసిన 35 బిలియన్ అమెరికన్ డాలర్ల సంచిత పెట్టుబడులు, ఉద్యోగులకు పరిహారం, మౌలిక సదుపాయాల అభివృద్ధితో సహా, భారతదేశ ఆత్మనిర్భర్ దృష్టికి గణనీయంగా దోహదపడ్డాయని వెల్లడించింది. కీస్టోన్ వెల్లడించిన దాని ప్రకారం, ఈ పెట్టుబడులు అమెజాన్‌ను భారతదేశంలో అతిపెద్ద విదేశీ పెట్టుబడిదారుగా, ఈ-కామర్స్ ఎగుమతులకు అతిపెద్ద తోడ్పాటుదారునిగా, దేశంలోని అగ్ర శ్రేణి ఉద్యోగ సృష్టికర్తలలో ఒకటిగా నిలిపాయి. ఫుల్ఫిల్మెంట్ కేంద్రాలు, రవాణా నెట్‌వర్క్‌లు, డేటా సెంటర్లు, డిజిటల్ చెల్లింపుల మౌలిక సదుపా యాలు, సాంకేతిక అభివృద్ధితో సహా భౌతిక, డిజిటల్ మౌలిక సదుపాయా లను నిర్మించడానికి కంపెనీ పెద్ద ఎత్తున పెట్టుబడి పెట్టింది. కీస్టోన్ నివేదిక ప్రకారం, అమెజాన్ 12 మిలియన్లకు పైగా చిన్న వ్యాపారాలను డిజిటలైజ్ చేసి, $20 బిలియన్ల సంచిత ఈ-కామర్స్ ఎగుమతులకు తోడ్పడింది, అదే సమయంలో 2024లో భారతదేశంలోని పరిశ్రమలలో సుమారు 2.8మిలియన్ల ప్రత్యక్ష, పరోక్ష, ప్రేరేపిత, కాలానుగుణ ఉద్యోగాలకు మద్దతు ఇచ్చింది.

## తెలంగాణలో రూ.10వేల కోట్లకు పైగా పెట్టుబడి పెట్టనున్న గోద్రేజ్ ఇండస్ట్రీస్ గ్రూప్



**విజయవాడ మేజర్ న్యూస్ :**భారతదేశంలోని అతిపెద్ద, అత్యంత వైవిధ్యభరితమైన వ్యవసాయ వ్యాపారాలలో ఒకటైన గోద్రేజ్ ఆగ్రోవెట్ అనుబంధ సంస్థ అయిన క్రీమ్‌లైన్ డైరీ ప్రొడక్ట్స్ లిమిటెడ్, గోద్రేజ్ జెర్సీబ్రాండ్ పేరుతో ఉత్పత్తులను విక్రయిస్తోన్న సంస్థ, తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025లో భాగంగా తెలంగాణ ప్రభుత్వం (జిఓటి)తో ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయు)పై సంతకం చేసింది. ఈ కంపెనీ 40 ఎకరాలలో అత్యాధునిక పాల ప్రాసెసింగ్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయడానికి 150 కోట్ల రూపాయలను పెట్టుబడి పెట్టనుంది. ఈ కొత్త పెట్టుబడితో, రాష్ట్రంలో గోద్రేజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ యొక్క మొత్తం పెట్టుబడి ప్రణాళికలు ఇప్పుడు దాని వివిధ వ్యాపారాలలో 10 వేల కోట్ల రూపాయలకు పైగా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, గోద్రేజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్‌పర్సన్ పిరోజ్షాగోద్రేజ్, గోద్రేజ్ జెర్సీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఆనంద్ రామస్వామి, గోద్రేజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ కార్పొరేట్ వ్యవహారాల గ్రూప్ ప్రెసిడెంట్ రాకేష్ స్వామి సమక్షంలో ఈ అవగాహన ఒప్పందంపై సంతకాల కార్యక్రమం జరిగింది.

## నేడు లక్ష్మీపురంలో శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు

**చల్లపల్లి, మేజర్ న్యూస్:** చల్లపల్లి మండలం లక్ష్మీపురం గ్రామపంచాయతీలో గురువారం అవనిగడ్డ నియోజకవర్గ శాసనసభ్యులు డా. మండలి బుద్ధప్రసాద్ చేతులమీదుగా శంఖుస్థాపన, ప్రారం భోత్సవాలు జరుగనున్నట్లు సర్పంచ్ కొల్లూరి కోటేశ్వరరావు తెలిపారు. లక్ష్మీపురం సెంటరులో 15వ ఆర్థికసంఘం నిధులు రూ.36 లక్షలతో గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంఖుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. ఉపాధి హామీ పథకం నిధులు రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతుసేవా కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభిస్తారని వివరించారు.

## పుట్టలమ్మ మండప నిర్మాణానికి జంపాల హామీ



**కొండపల్లి మేజర్ న్యూస్ :** కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పుట్టలమ్మ గట్టు వాసులు తమ ఆరాధ్య దైవం పుట్టలమ్మకు శాశ్వత మండప నిర్మాణం చేయాలని తలచారు. మంగళవారం తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య స్థానికుల విజ్ఞప్తి మేరకు పుట్టలమ్మ గట్టు పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు ఆయనను తమ ఆరాధ్య దైవం పుట్టలమ్మకు మండప నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. వెంటనే స్పందించిన జంపాల సీతారామయ్య తన సొంత నిధులతో పుట్టలకు శాశ్వత మండప నిర్మాణం చేస్తానని స్థానికులకు హామీ ఇచ్చారు. అడిగిన వెంటనే తమ సహాయం చేసేందుకు సిద్ధమైన జంపాల సీతారామయ్య కి ఆ పుట్టలమ్మ ఆశీస్సులు ఉండాలని ప్రార్థిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సాంబమూర్తి, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాల పరిరక్షణకు ప్రజల నుంచి విశేష స్పందన



**జగ్గయ్యపేట, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ వ్యాప్తంగా 61600 (అరవై ఒక వెయ్యి ఆరు వందలు) సంతకాల సేకరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైస్సార్సీపీ సమన్వయ కర్త తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ వైద్యశాల పరిరక్షణకు వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు నియోజకవర్గంలో చేపట్టిన కోటి సంతకాల స్వీకరణ కార్యక్రమం విజయవంతం అయిందని అన్నారు. నియోజకవర్గ పార్టీ నాయకులతో కలిసి జగ్గయ్యపేట నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ నాగేశ్వరావు, నియోజకవర్గ పరిశీలికులు ఆళ్ల చల్లారావు ఈ సంతకాల స్వీకరణ పత్రాలను ఒక ప్రత్యేకమైన వాహనంతో జెండా ఊపి జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ కార్యాలయం నుంచి విజయవాడ జిల్లా కార్యాలయానికి పార్టీ నాయకులు కలిసి పంపించడం జరుగుతుంది అన్నారు. వైఎస్ఆర్సిపి కార్యాలయం నుంచి ప్రత్యేకమైన వాహనంలో పార్టీ నాయకులు కార్యకర్తలు నడుమ ర్యాలీగా విజయవాడ రోడ్డు మీదగా చిల్లకల్లు వరకు వెళ్లి ఆ ప్రత్యేకమైన వాహనాన్ని విజయవాడ జిల్లా పార్టీ కార్యాలయానికి పంపడం జరిగిందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా విద్యార్థుల నుంచి వృద్ధుల వరకు సంతకాల కార్యక్రమంలో భాగ్యస్వాములయ్యారు అని, భవిష్యత్తు తరాల కోసం ఈ సంతకం ఉపయోగపడాలని ఆకాంక్షించారు, ప్రభుత్వం మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరణ ప్రకటిస్తున్న చంద్రబాబు ప్రభుత్వం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమ కార్యక్రమంలో భాగంగా కోటి సంతకాలను ప్రజల నుంచి స్వీకరించారుఅని, వైఎస్ఆర్సిపి నిర్ణయించిందన్నారు. రాష్ట్రంలో గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం హయాంలో నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేనివిధంగా 17 మెడికల్ కళాశాలలు తీసుకువచ్చిన విషయం తెలిసిందే 2023 -24 కాలంలోనే అందులో ఐదు కళాశాలలో ప్రారంభించారు, మిగతా కళాశాలల్లో వివిధ దశల్లో ఉన్నాయి, కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజా ప్రయోజనాలను కాదని కేవలం రాజకీయ కక్షతో వీటికి మంగళం పాడి తన బాధ్యత నుండి తప్పుకొని పీసీసీ విధానాల్లోకి వీటిని ప్రైవేట్ వారికి కట్టబెట్టేందుకు సిద్ధమయిందని అదే జరిగితే పేద విద్యార్థులకు వైద్య విద్యను అభ్యసించాలన్న కళ నెరవేరకుండా పోతుంది. అని పేర్కొన్నారు. ప్రజల పక్షాన నిలిచిన వైసిపి ప్రభుత్వ కళాశాలలో ప్రైవేటీకరణ చేయడానికి వైఎస్ఆర్సిపి తీవ్రంగా ఖండించింది. పార్టీ నేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజా ఉద్యమానికి పార్టీ నేతలు సంతకాల స్వీకరణకు శ్రీకారం చుట్టారు, ఇందులో భాగంగా ప్రజల మద్దతు కోరుతూ కోటి సంతకాల స్వీకరణ చేపట్టి రాష్ట్ర గవర్నర్‌కి అందజేయాలని నిర్ణయించుకున్నారు అక్టోబర్ లో రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమం ప్రారంభమైందని ఈ నెల మూడో తేదీ వరకు నియోజకవర్గంలో సంతకాల స్వీకరణ పూర్తయిందని ఈనెల 10 అంటే ఈరోజు సంతకాల కరపత్రాలు ప్రత్యేక వాహనం ద్వారా జిల్లా కేంద్రాలకు తరలిస్తున్నామని అనంతరం 15వ తేదీన జిల్లా కార్యాలయం నుంచి పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలిస్తామని అక్కడి నుంచి ఈ నెల 17న జగన్మోహన్ రెడ్డి తో కలిసి గవర్నర్ కి వెళ్లి ప్రజా అభిప్రాయాన్ని అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ (చిన్న), రాష్ట్ర సంయుక్త కార్యదర్శిలు మండవ శ్రీనివాస్ గౌడ్, గింజుపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర ఎంపీపీ సంఘాల అధ్యక్షుడు మార్కపూడి గాంధీ, రాష్ట్ర అనుబంధ విభాగాల ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు సంపత్ విజిత, కన్నమాల శామ్యూల్, బత్తుల రామారావు, పెంటి శ్రీనివాసరావు, దర్శనాల వెంకటరమణ, కాటేపల్లి రవికుమార్, శివరాత్రి పృథ్వీరాజ్ పట్టణ పార్టీ అధ్యక్షులు పటాన్ ఫిరోజ్ ఖాన్ మండల పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహారావు, పొన్నం కోటేశ్వరరావు, జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ వివిధ అనుబంధ విభాగాల నాయకులు కార్యకర్తలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, మహిళలు, వైఎస్ఆర్సిపి అభిమానులు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడి చెంతకే వైద్య సేవలు జయప్రద ఫౌండేషన్ లక్ష్యం...



**పెనుగంచిప్రోలు, మేజర్ న్యూస్ :** ఆరోగ్యమే మహాభాగ్యం సమాజంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి ఆనందంగా జీవించాలి అనే ఉన్నత ఆశయంతో విలువలతో కూడిన వైద్య సేవలు అందించుచున్న జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ ఆధ్వర్యంలో ప్రతి పేదవారి చెంతకే వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో బుధవారం పెనుగంచిప్రోలు మండలం, ముచ్చింతాల గ్రామంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో 570 మందికి వైద్య సేవలు అందించడం జరిగిందని జయప్రద పౌండేషన్ వారు తెలిపారు. వారిలో కంటి వైద్య సేవలు పొందిన వారు 280మంది, దృష్టిలోపములో ఉండి కళ్ళజోడులు అవసరమైన వారు 165మంది వీరందరికీ త్వరలో జయప్రద ఫౌండేషన్ ద్వారా కళ్ళజోడు అందజేయబడునని వారు తెలియజేసారు. శుక్లములు, పొరలు ఉండి ఆపరేషన్లు అవసరమైన వారు 68 మందికి త్వరలో శంకర్ నేత్ర చికిత్సలయం విజయవాడ వారి వద్ద ఆపరేషన్లు ఉచితంగా చేయించబడునని వారు తెలిపారు. జనరల్ వైద్య సేవలు 290 మంది పొందడం జరిగిందన్నారు. షుగర్,బీపీ, రక్త, హెచ్ బి1సి పరీక్షలు జరిపి అవసరమైన వారందరూ ఉచితంగా మందులు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కోఆర్డినేటర్ కట్టా వెంకట నరసింహారావు, చింతల సీతారామయ్య, నలజాల రాజు, వేగినీటి గోపాలకృష్ణమూర్తి, జిల్లేపల్లి సుధీర్ బాబు, పొన్నం నరసింహారావు, గుజ్జర్లపూడి వెంకటేశ్వర్లు, కనకపుడి బాబురావు, జడ గంగరాజు, గ్రామ ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వివోఏలు, ఫౌండేషన్ వాలంటీర్లు, పాల్గొని సేవలు అందించిన ప్రతి ఒక్కరికి పౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ ధన్యవాదాలు తెలియజేసారు.

## ప్రతి పేదవారికి కార్పొరేట్ స్థాయి వైద్య సేవలే జయప్రద ఫౌండేషన్ లక్ష్యం



**పెనుగంచిప్రోలు, మేజర్ న్యూస్:** మండలంలో గత నెలలో శనగపాడు, వెంకటాపురం గ్రామాలలో ఉచిత నేత్ర వైద్య శిబిరంలో కంటిలోపములు గుర్తించిన శనగపాడు వారికి 115 మందికి, వెంకటాపురం గ్రామంలోని వారికి 125 మందికి మొత్తం 240 మందికి ఉచితంగా కళ్ళజోడులను జయప్రద ఫౌండేషన్ చైర్మన్ మాజీ ఎమ్మెల్సీ టిడి జనార్ధన్ చేతుల మీదగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని వారందరూ నాకు సుపరిచితులే మీ అందరితో నాకు 40 సంవత్సరముల నుండి ఎంతో అనుబంధం ఉన్నదని నేను ఇంత వాడిని అవ్వటానికి కారణమైన ఈ ప్రాంత ప్రజలకు ఎంతో కొంత సేవ చేసి వారి రుణం తీర్చుకోవాలనే సంకల్పంతో మా కుటుంబం, పిల్లలునేను ఒక్క మంచి ఆలోచనతో ప్రజలందరి ఆరోగ్యమే మహాభాగ్యం అనుకొని అందులో సర్వేంద్రియానం నయనం ప్రధానం అని కంటి వైద్యంతో ప్రతి పేదవాడికి మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో వారి వారి గ్రామాలలో మారుమూల ప్రాంతాలకు కూడా కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఫౌండేషన్ స్థాపించి ఇప్పటివరకు ఈ నియోజకవర్గంలో 50 క్యాంపులు నిర్వహించి 23 వేల మందికి వైద్య సేవలు అందించామని తెలిపారు. కంటి లోపాలు ఉండి శుక్లముల ఆపరేషన్ అవసరమైన 1050 మందికి ఉచితంగా ఆపరేషన్లు చేయించామని, 7500 మందికి ఇప్పటివరకు ఉచితంగా కళ్ళజోడు అందించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ కట్టా వెంకట నరసింహారావు, మాజీ ఎంపీపీ వేగినేటి గోపాలకృష్ణమూర్తి, శనగపాడు సర్పంచ్ సైదులు, ఎన్ఎస్పిడిసి చైర్మన్ ఏలూరు గోపాలరావు, వెంగనాయకుని పాలెం ఎక్స్ సర్పంచ్ నరసింహారావు వెంకటాపురం నాయకులు కమతం బ్రహ్మానందరావు గ నలుమోలు శివరాం ప్రసాద్,, వివిధ హోదాల్లో ఉన్న ఆయా గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంతరిక్ష సాంకేతికతతో కొత్త దిశలు - సమాజ అభివృద్ధికి అవకాశాలు



**గుడ్లవల్లేరు, మేజర్ న్యూస్:** స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో అడ్వాన్సు స్పేస్ సైన్స్ అండ్ సొసైటీ అను అంశంపై సెమినార్‌ను ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్ అకాడమీ (ఏ.పి.ఎస్.సి.), అమరావతి, శేషాద్రి రావు గుడ్లవ ల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ సంయుక్త ఆధ్వర్యంలో అకాడమీ ఫర్ సైన్స్, టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్, హైదరాబాద్ సహభాగత్వంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల చైర్మన్ డా క్టర్ నాగేశ్వరరావు వల్లూరుపల్లి విచ్చేశారు. గౌరవ అతిథులుగా పూర్వ ప్రఖ్యాత శాస్త్రవేత్త, అసోసియేట్ డైరెక్టర్ ఎన్.డి.ఎస్.సి.-షార్(ఎస్.హెచ్.ఏ.ఆర్.), ఏ.పీ.ఎస్.ఏ. ఉపాధ్యక్షులు డాక్టర్ వి. శేషగిరిరావు, కార్యనిర్వాహణ కార్యదర్శి, ఏ.పి.ఎస్.ఏ., పూర్వ డిప్యూటీ డైరెక్టర్, ఎన్.ఆర్.ఎస్.సి.-ఇస్రో డాక్టర్ కె.వి. రమణ పాల్గొన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ పి సిద్దయ్య ప్రారంభ ఉపన్యాసం చేసి స్పేస్ టెక్ ఆవశ్యకతను వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ మాట్లాడుతూ స్థిరమైన అభివృద్ధి చెందుతున్న సాంకేతిక అంశాలలో న్యూస్పేస్ - స్పేస్ టెక్ అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నదని తదనుగుణముగా విద్యార్థులు వీటిపై దృష్టి సారించాలని హితవు పలికారు. డాక్టర్ కె.వి రమణ "జియో ఇన్ఫర్మేషన్ ఫర్ సొసైటల్ అప్లికేషన్స్" అను అంశంపై మాట్లాడుతూ భౌగోళిక సమాచారం అనేది ఉపగ్రహాలు, రిమోట్ సెన్సింగ్, జీ.పి.ఎస్., జి.ఐ.ఎస్. సాంకేతికతల ద్వారా సేకరించబడే భూ ఆధారిత డేటా అని, వ్యవసాయ రంగంలో పంటల స్థితిగతుల విశ్లేషణ, నీటి లభ్యత అంచనా, భూమి వినియోగ మార్పులను గుర్తించడం వంటి కార్యక్రమాలకు జీ.ఐ.ఎస్. ఎంతో సహాయకారిగా మారిందని అన్నారు. జియో ఇన్ఫర్మేషన్ సాంకేతికత ద్వారా నగర ప్రణాళిక, గ్రామాభివృద్ధి, వాతావరణ మార్పుల అధ్యయనం వంటి కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అమలవుతున్నాయని అన్నారు. సాంకేతిక అవకాశాలను యువత, పరిశోధకులు, స్టార్టప్‌లకు కొత్త దిశను చూపుతూ భారతదేశాన్ని ముందు వరసలో నిలిపే శక్తిని కలిగి ఉన్నాయని అన్నారు. అనంతరం కళాశాల చైర్మన్ డాక్టర్ నాగేశ్వరరావు వల్లూరుపల్లి, కళాశాల డైరెక్టర్ డాక్టర్ పి. సిద్దయ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్,యాజమాన్య సలహాదారులు డాక్టర్ రవీంద్రబాబు అతిథులను దుశ్శాలువా, జ్ఞాపికతో గౌరవ సత్కారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఆర్.సి.హెచ్. శాస్త్రి, పి.జి.సి.ఆర్.డి. డైరెక్టర్ డాక్టర్ జి.వి.ఎస్.ఎన్.ఆర్.వి. ప్రసాద్, అకడమిక్ స్ట్రెంగ్ధనింగ్ అండ్ అడ్వాన్స్మెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. కామరాజు, వివిధ విభాగాల మెంటర్స్, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సెమినార్ కు ఐ.టి.విభాగాధిపతి డాక్టర్ డి.ఎన్.వి.ఎస్.ఎల్.ఎస్. ఇందిర, ప్రొఫెసర్ డాక్టర్ కవిత కో-ఆర్డినేటర్స్ గా వ్యవహరించారు.

## ప్లాస్టిక్ని సమూలంగా నిర్మూలించాలి

**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఘంటసాల స్వచ్ఛభారత్లో భాగంగా ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు గ్రామస్తులు కలిసి ప్లాస్టిక్ నిర్మూలన, మొక్కలు నాటే కార్యక్రమం బుధవారం చేపట్టారు. జాతీయ సేవా పథకంలో భాగంగా గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద యు వి ఆర్ గొర్రెపాటి స్కూల్,ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వద్ద, ఘంటసాల గ్రామపంచాయతీ వద్ద గ్రామస్తులు అధికారులు స్కూల్ విద్యార్థులు మొక్కలు నాటారు. ప్లాస్టిక్ నిర్మూలన మొక్కల పెంపకం పై అవగాహన ర్యాలీని నిర్వహిస్తూ గ్రామస్తులకు, స్కూల్ విద్యార్థులకు ఘంటసాల విద్యార్థులు చార్ట్ల సహాయంతో అవగాహన కల్పించారు. జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ స్వచ్ఛ ఘంటసాల సభ్యులు వి ప్రసాద్ రావు, జి సురేష్ పంచాయతీ సెక్రటేరియట్, టి. జయలక్ష్మి డాక్టర్ సి సంధ్యారాణి, డాక్టర్ ఎం ఉషారాణి, డాక్టర్ ఏ జె సువర్ణలతా పాల్గొన్నారు.

## వృద్ధ మహిళలకు రగ్గులు పంపిణీ

**పెడన, మేజర్ న్యూస్ :** ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఒంటరి,వితంతు, వృద్ధులకు రగ్గుల పంపిణీ చేశామని ఫెడరేషన్ అధ్యక్షుడు భండారు ఆనంద ప్రసాద్ తెలిపారు.ఈ మేరకు సుమారు 100 మంది వృద్ధులకు దుప్పట్లను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందప్రసాద్ మాట్లాడుతూ చలికాలంలో ఇబ్బందులు పడుతున్న మహిళలకు కొంతైనా మంచి జరగాలని వారివారి కుటుంబాల ఆరోగ్యాలు బావుండాలని ఆకాంక్షించారు. అనంతరం పేరిశెట్టి నాగరవి మాట్లాడుతూ పెరుగుతున్న చలికాలంలో అవసరమైన వృద్ధులకు,పేదలకు చలినుంచి రక్షణ కల్పించాలని ఆశించిన మానవతావాది కొలుకుల నాగేంద్రం, ఆర్థిక సౌజన్యంతో రగ్గుల పంపిణీ చేయడం ఆనందంగా ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో గౌరీమాష్టారు,వూటుకూరి సుబ్బారావు,పిచ్చుక ఫణి, ఆకురాతి జనార్దన్,బళ్ళ సాంబశివరావు, దొడ్డిపట్ల నాగేశ్వరరావు, యర్రా చినబాబు,వుమ్మిటి లింగేశ్వర రావు,బూసంసాయి బాబు, బళ్ళ నాగేశ్వరరావు వృద్ధులు పాల్గొన్నారు.

## వయ్యారిభామ మొక్కలపై అవగాహన

**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఘంటసాల లో వయ్యారిభామ కలుపు మొక్కలపై రైతులకు ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం బాపట్ల విద్యార్థులు ఎన్ఎస్ఎస్లో అవగాహన కల్పించారు. ఘంటసాల లో వయ్యారిభామ కలుపు మొక్క యొక్క నివారణ చర్యలు గురించి రైతులకి వివరించి, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. వయ్యారిభామ వలన కలిగే నష్టాలు సమగ్ర యాజమాన్యం గురించి విద్యార్థులు వివరించారు. గ్రామస్తులు బాపట్ల ప్రొఫెసర్లు అయిన డాక్టర్ సి సంధ్యారాణి, డాక్టర్ ఎం ఉషారాణి, డాక్టర్ ఏజే స్వర్ణలత పాల్గొన్నారు

## ప్రకటించిన మద్దతు ధరకు దాన్యం కొనుగోలు చేయండి



**కోడూరు మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు రైతుల వద్ద ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోడూరు మండల రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు బుధవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద డిప్యూటీ తహశీల్దార్ ఎన్ పద్మప్రియకు వినతి పత్రం అందించారు ప్రభుత్వం ప్రకటించిన రూ.1.790 మద్దతు ధరకు ఇప్పటివరకు మండలంలో ఒక్క బస్తా ధాన్యం కూడా కొనుగోలు చేయలేదని వారు ఆరోపించారు

## ఆర్వోబీ నిర్మాణ ప్రతిపాదనపై ఆర్డీవో పరిశీలన

**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 10 (మేజర్ న్యూస్) :** వీరవల్లి నుండి రేమల్లి వెళ్లే రహదారిలో ఒద్దుల గేటు పైగా రైల్వే ఓవర్ బ్రిడ్జ (ఆర్వోబీ) నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనపై గుడివాడ ఆర్డీవో సుబ్రహ్మణ్యం బుధవారం పర్యటించారు. నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన ఆయనతో పాటు బాపులపాడు తహసీల్దార్ బి. మురళీకృష్ణ, వీరవల్లి గ్రామ సర్పంచ్ పిల్లా అనిత రామారావు, ఉప సర్పంచ్ లంక అజయ్, పీఏసీఎస్ ఛైర్మన్ కలపాల నాని బాబు పాల్గొన్నారు. అలాగే రంగన్నగూడెం, వేలేరు, రేమల్లి గ్రామాల ప్రముఖులు గుండపనేని ఉమావర ప్రసాద్, వేములపల్లి శ్రీనివాసరావు, మండాది రవీంద్ర, నళీనికాంత్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల సర్వేయర్ ఫణి కుమార్, వీరవల్లి వీఆర్వో సునీల్ కుమార్, వీఆర్ఏ కోటేశ్వరరావు, గ్రామ సచివాలయ సిబ్బంది కూడా పరిశీలన కార్యక్రమంలో భాగమయ్యారు. నిర్మాణం పూర్తయ్యిన తర్వాత వీరవల్లి, రంగన్నగూడెం, వేలేరు, రేమల్లి గ్రామాల చెరుకు రైతులకు ప్రయాణ సౌకర్యం మరింత మెరుగుపడుతుందని పెద్దలు, రైతులు ఆర్డీవో దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా చెరుకు పంటను నేరుగా ఫ్యాక్టరీలకు తరలించడానికి అనువైన రవాణా మార్గం సిద్ధం అవుతుందని వారు అభిప్రాయపడ్డారు.

## రోడ్డు నిర్మాణానికి రూ.2.48 కోట్లు మంజూరు పట్ల ఎమ్మెల్యే మండలికి ధన్యవాదములు తెలిపిన గ్రామస్తులు

అవనిగడ్డ, మేజర్ న్యూస్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే ప్రశంసనీయులని వేణుగోపాలపురం గ్రామస్థులు అన్నారు. తమ గ్రామానికి ప్రధాన రహదారి మంజూరు చేయించిన సందర్భంగా బుధవారం సాయంత్రం స్థానిక కార్యాలయంలో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ను కలిసి ఘనంగా సత్కరించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తమ ఉల్లిపాలెం - సాలెంపాలెం వయా వేణుగోపాలపురం ప్రధాన రహదారి 7.851 కిలోమీటర్ల మేరకు నిర్మాణానికి సాస్కి నిధుల నుంచి రూ.2.48 కోట్లు మంజూరు చేసిన సందర్భంగా ధన్యవాదములు తెలిపారు. సుదీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న తమ రోడ్డు సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యే బుద్ధప్రసాదుకు ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో వేణుగోపాలపురం గ్రామస్థులు పాల్గొన్నారు:

## ఉద్యాన పంటల ప్రస్తుత పరిస్థితులపై రైతులకు శిక్షణా

**పెనుగంచిప్రోలు, మేజర్ న్యూస్ :**మండలంలో అనిగండ్లపాడు గ్రామంలో ఉద్యాన పంటల్లో ప్రస్తుత పరిస్థితులపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కేవీకే ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. యం. రవి కిషోర్ మాట్లాడుతూ రైతులకు మిరపలో సమగ్ర సాగు పద్ధతులు పాటిస్తేనే నల్ల తామర పురుగు ఉధృతిని తగ్గించవచ్చని అలానే విచక్షణ రహితంగా పురుగు మందుల వాడకాన్ని తగ్గించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్సి డిడిఏ వెంకటేశ్వర్లు, ఏ డి ఏ సి. భవాని పాల్గొని పంటలో నేల సామర్థ్యం, మట్టి పరీక్ష, ఎరువుల వినియోగం పై రైతులకు అవగాహన కల్పించారు. ఉద్యాన శాస్త్రవేత్త డా. కె. లక్ష్మికళ మాట్లాడుతూ ఉష్ణోగ్రతలు తగ్గటం వల్ల నల్ల తామర పురుగు ఉధృతి పెరుగుతుందని రైతులు అప్రమత్తమై సిఫారసు చేసిన పురుగు మందులను అనగా బ్రాఫ్లానిలైడ్ 34 మిలీ, ఫ్లుక్సమేటమైడ్ 160 మీ లీ, స్పైనటోరం 200 మీ లీ, స్పైరో టెట్రామ్యాట్ 200 మీ లీ వాటి తీవ్రత ఎక్కువ ఉన్నప్పుడు పిచికారి చేసుకోవాలని అలాగే ప్రతి పిచికారీలో వేపకు సంబంధించిన పురుగు మందులను వాడాలని తెలిపారు. మామిడిలో తేనె మంచు పురుగు నివారణకు క్లొరిపైరిఫాస్ 2.5 మీ.లీ అలాగే వేప నూనె 10000 పీపీఎం 1 మి లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. ఉద్యాన అధికారి నీలిమ ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పథకాలను రైతులకు వివరించడం జరిగింది. రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్య వ్యక్తిత్వ వికాసానికి విజయ సోపానాలు

**మొవ్వ మేజర్ న్యూస్:** యువత విజయాలకు విద్య వ్యక్తిత్వ వికాసం సరైన మార్గం అని విశ్రాంత ఉపాధ్యాయులు పామర్తి వెంకటనారాయణ పేర్కొన్నారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కూచిపూడి శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండల పరిధి లోని నిడుమోలు జిల్లా పరిషత్ హై స్కూల్ ప్లస్ (బాలికల జూనియర్ కాలేజి), కాజ, కోసూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకునిర్వహించిన కెరీర్ గైడెన్స్ లో పలు సూచనలు ఇచ్చి అవగాహన కల్పించారు. పదవ తరగతి తర్వాత విద్యార్థులకుగల ఉన్నత విద్య వృత్తి విద్య, వ్యాపార, వ్యవసాయ, పరిశ్రమల అనుబంధ అవకాశాలపై వివరించారు. ఈ అవకాశాలను ప్రతి విద్యార్థి అందుకోవాలని, వాటికి అవసరమైన ప్రతిభా పాటవాలను విజయ అవకాశాలకు అనుగుణంగా మలచుకునే విధానంపై కూలంకషంగా వివరించారు. ప్రతి విద్యార్థి తమ ప్రతిభతోఉన్నతశిఖరాలను అందుకోవటానికి చదువు వ్యక్తిత్వ వికాసం, జీవన నైపుణ్యాలు, తదితర అంశాలపైసవివరంగా వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో గత విద్యా సంవత్సరం 10వ తరగతిలో ప్రథమ శ్రేణి ద్వితీయ శ్రేణి విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందించారు. ఈ కార్యక్రమాలోఅధ్యక్షురాలు పసుమర్తి శ్రీలక్ష్మి తరపున ఆయన కుమారుడు నరసింహఫణీంద్ర, చైర్మన్ పిట్టు శ్రీనివాసరావు, కో చైర్మన్ తాళ్లూరి మోహన కృష్ణ, కార్యదర్శి మాతంగి కిషోర్, ఈసీ ఎడ్యుకేషన్ మేక రాణి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కాసాని అరుణ, టీ.వెంకటరమణి, వి సమాధానరావు, ఆయా గ్రామాల ప్రముఖులు డైరెక్టర్లు పాల్గొన్నారు.

## మోదీ, చంద్రబాబు, పవన్ చిత్రపటాలకు పాలాభిషేకం

**కోడూరు మేజర్ న్యూస్ :**మండలం పరిధిలోని గ్రామీణ రోడ్ల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం రూ 8 కోట్లు నిధులు మంజూరు చేసిన సందర్భంగా ప్రధాన సెంటర్లో కూటమి నాయకులు బుధవారం మోదీ. చంద్రబాబు పవన్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు కూటమి గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని నాయకులు అన్నారు కార్యక్రమానికి జనసేన యువనాయకుడు మండలి వెంకట్రావు హాజరై మాట్లాడారు.

## ఎమ్మెల్యే ఆదేశాలతో విద్యార్థినిలకు వైద్య చికిత్సలు

**గన్నవరం మేజర్ న్యూస్ :** గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు వసతి గృహంలోని బాలికలకు వైద్య చికిత్సలు అందించారు. మంగళవారం రాత్రి దావాజీగూడెం గ్రామంలోని ఎస్సీ, బీసీ బాలికల వసతి గృహాలను ఎమ్మెల్యే వెంకట్రావు ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా హాస్టల్లోని కొందరు బాలికలు చర్మ సంబంధిత రుగ్మతలతో బాధపడుతున్నట్లు ఎమ్మెల్యేకు తెలియజేయగా వెంటనే స్పందించిన ఆయన తక్షణమే వైద్య శిబిరం ఏర్పాటు చేసి బాలికలకు సరైన వైద్యం అందించాలని ఆదేశించారు. గన్నవరం సామాజిక వైద్యశాలలో చర్మవ్యాధుల నిపుణులు లేకపోవడంతో గుడివాడ ఏరియా వైద్యశాల నుంచి డాక్టర్ సుగుణావతిని డిప్యూటేషన్ పై పిలిపించి బుధవారం ఉదయం రెండు హాస్టల్స్ లోను వైద్య శిబిరం నిర్వహించారు. ఎస్సి హాస్టల్ లో 18 మంది బాలికలకు చర్మ సంబంధ వ్యాధులతో బాధపడుతుండగా వారికి చికిత్స చేసి మందులు అందజేశారు. బీసీ బాలికల వసతి గృహంలో మొత్తం 120 మందిలో 31 మందికి వైద్య చికిత్స అందించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం సామాజిక ఆరోగ్య కేంద్రం జనరల్ వైద్య నిపుణులు డాక్టర్ షహనాజ్,ఎంపీడీవో స్వర్ణలత, ఈవో ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. సమస్య చెప్పిన వెంటనే స్పందించి తమకు వైద్య సాయం అందించిన ఎమ్మెల్యే వెంకట్రావుకు బాలికల కృతజ్ఞతలు తెలిపారు.

## కూటమి ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి సాధ్యం



**పెడన మేజర్ న్యూస్ :** ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న రోడ్ల సమస్యను కూటమి ప్రభుత్వం మాత్రమే పరిష్కరించగలరని పెడన నియోజవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, గుడివాడ ఎమ్మెల్యే వెనుగండ్ల రాము అన్నారు. ఈ మేరకు గుడివాడ నియోజకవర్గం గుడ్లవల్లేరు మండలం వేమవరం గ్రామం నుండి పెడన నియోజకవర్గం గూడూరు మండలం నాగారం వరకు రూ. 1.31 కోట్లతో నిర్మించే బీటీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు పాల్గున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గత వైసిపి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి మచ్చుకైనా ఎక్కడా కనబడలేదని ఎద్దేవా చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూనే, పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ నియోజకవర్గంలోని గ్రామాల్లో రహదారుల అభివృద్ధికి 11కోట్ల పంచాయతీ నిధులు మంజూరైనట్లు వెల్లడించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తాము పంపిన ప్రతిపాదనలను ఆమోదిస్తూ, గ్రామాల అభివృద్ధికి సహకరిస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నారని అన్నారు.వైసిపి పాలనలో గ్రామాలు అంతులేని నిర్లక్ష్యానికి గురైతే, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో గ్రామాలు ప్రగతి పథంలోకి వెలుతు, రోడ్ల యొక్క రూపురేఖలు మారుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం



**మొవ్వ మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన మొవ్వ వి.ఎస్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో బుధవారం "అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్స పొలిటికల్ సైన్స్ విభాగం లెక్చరర్ డాక్టర్ ఎం. సుందర రావు ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపా ల్ డాక్టర్ ఎస్.మాధవి అధ్యక్షతన ఒక సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల పొలిటికల్ సైన్స్ లెక్చరర్ డాక్టర్ ఎం సుందర రావు మాట్లాడుతూ మానవ హక్కుల దినోత్సవాన్ని అంతర్జాతీయ సమాజం ప్రతి సంవత్సరం డిసెంబర్ 10న జరుపుకుంటున్నామన్నారు. ఇది 1948లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ మానవ హక్కుల సార్వత్రిక ప్రకటనను ఆమోదించిన రోజును గుర్తుచేస్తుందన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 10ని మానవ హక్కుల దినోత్సవంగా స్వీకరించమని అన్ని రాష్ట్రాలు ఆసక్తిగల సంస్థలను ఆహ్వానిస్తూ అసెంబ్లీ 423 (వి) తీర్మానాన్ని ఆమోదించిన తర్వాత, 1950 నుంచి మానవ హక్కుల దినోత్సవం అధికారికంగా ప్రారంభమైందన్నారు. జనరల్ అసెంబ్లీ డిక్లరేషన్‌ను ఆమోదించినప్పుడు, దీనిని "అన్ని దేశాలకు సాధించిన సాధారణ ప్రమాణం"గా ప్రకటించారు, మానవ హక్కుల సార్వత్రిక ప్రకటన మనందరికీ అర్హత కలిగిన విస్తృత శ్రేణి ప్రాథమిక హక్కులు, స్వేచ్ఛలను నిర్దేశిస్తుంది. ఇది జాతీయత, నివాస స్థలం, లింగం, జాతీయ లేదా జాతి మూలం, మతం, భాష లేదా ఏదైనా ఇతర హోదా ఆధారంగా తేడా లేకుండా ప్రతిచోటా ప్రతి వ్యక్తి హక్కులకు హామీ ఇస్తుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ డాక్టర్ ఎస్.మాధవి మాట్లాడుతూ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులు మనకు రాజ్యాంగం ద్వారా ఇవ్వబడ్డాయని ప్రతి ఒక్కరూ వాటిని ప్రచారం జీవించాలని తెలియజేశారు. కళాశాల ఎకనామిక్స్ లెక్చరర్ డాక్టర్ జి సురేష్ బాబు మాట్లాడుతూ అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం అనేది ప్రతి పౌరుడికి స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం ఇవన్నీ ప్రతి దేశంలో అమలు అవడానికి రాజనీతి తత్వవేత్తల యొక్క అభిప్రాయాలు ద్వారానే సమాజంలో మార్పులు రావడానికి దోహదపడ్డాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కేర్ మంజుల, కెప్టెన్ ఆర్. వెంకయ్య, డాక్టర్ ఎల్ ఎస్.కృష్ణారావు, ఎస్ సత్యనారాయణమూర్తి, డాక్టర్ కృష్ణమోహన్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# 12న మచిలీపట్నంలోని ఎస్ఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

## నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను శుక్రవారం మచిలీపట్నంలోని ఎస్ఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ తెలియజేశారు. దీనికి సంబంధించిన గోడ పత్రికను జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ కలెక్టరేట్ లోని వారి ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ జాబ్ మేళాలో దెక్కన్ ఫైన్ కెమికల్స్ ఇండియా లిమిటెడ్, జోయాలుక్కాస్ జ్యూవెలరీ, యాక్సిస్ బ్యాంక్, టాటా ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, క్వెస్ కార్ప్ లిమిటెడ్, ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, కోల్గేట్-పాల్మోలివ్ లిమిటెడ్, గోల్డ్ ప్రిన్స్ జ్యూవెల్ ఇండస్ట్రీ ఇండియా, రిలయన్స్ డిజిటల్, బెటర్ కాస్టింగ్స్, జస్ట్ డయల్ లిమిటెడ్, అపోలో ఫార్మసి, మోహన్ స్పింటెక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, అమర రాజా గ్రూప్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొం టున్నారని ఉపాధి అధికారి/డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డి.విక్టర్ బాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ పి.నరేష్ కుమార్ తెలిపారు. ఈ కంపెనీలలో గల ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, ఫార్మసి పూర్తి చేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు యువత అర్హులని, ఎంపిక అయిన వారికి మంచి వేతనము, ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవని, డిసెంబర్ 12న నిర్వహించబోయే జాబ్ మేళాకు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి, తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా, https://naipunyam.apgov.in/user-registration లింక్‌లో తప్పనిసరిగా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ కావడంతోపాటు, సదరు జాబ్ మేళాకు రెజ్యూమె లతో లేదా బయోడేటా ఫోరమ్ లతో పాటు ఆధార్, ఆధార్ కు లింక్ అయిన ఫోన్ నంబర్, పాన్ కార్డు, సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో రావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9966489796,6300618985, 9989519495 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.




# ఐనపూరు హైస్కూల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో పెరుగు, మజ్జిగ



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఐనపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ ప్రభుత్వం అందించే మధ్యాహ్న భోజనం పథకంలోని మెనూతో పాటుగా అదనంగా పెరుగు, మజ్జిగను అందిస్తున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ్మన వేణుగోపాలరావు విద్యార్థులకు సంపూర్ణ ఆరోగ్యం లో భాగంగా గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులకు ఇంటివద్ద పెరుగు, మజ్జిగ అలవాటు ఉంటుందని ఆలోచన చేశారు దీంతో ఆయన స్వయంగా విద్యార్థులందరికీ పాఠశాలలో కూడా దీనిని ప్రవేశపెట్టాలని ఆలోచన చేసి ముందుగా ఆయన దాతృత్వంతో ప్రారంభించారు. అనంతరం పాఠశాలలోని పలువురు ఉపాధ్యాయులు కూడా ఈ కార్యక్రమానికి సహకారం అందించేందుకు ముందుకు వచ్చారు. ఈనెల 5వ తేదీన జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో తాను స్వయంగా తన స్వంత ఖర్చులతో పాఠశాలలో చదువుతున్న పిల్లలందరికీ, కార్యక్రమానికి హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులకు పెరుగు, మజ్జిగను అదనంగా వడ్డించి అందరి చేత ప్రశంసలందుకున్నారు. ఇదే విషయాన్ని మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులందరికీ తెలియజేసి, ఈకార్యక్రమంలో తమ వంతుగా పాఠశాల ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు, దాతలు, గ్రామస్తులు కూడా వీలును బట్టి, ఈ మంచి కార్యక్రమంలో పాల్గొని అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిర్ణయాన్ని ప్రేరణగా తీసుకున్న పాఠశాలలోని బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయులు జి.శ్రీనివాస్ ఒకరోజు తనవంతుగా పిల్లలందరికీ పెరుగు, మజ్జిగతో భోజనం పెట్టించి తమ వంతు సహకారం అందించారు. అదేరోజు పాఠశాలలో జరిగిన సమావేశంలో ప్రధానోపాధ్యాయుల వారి మాదిరిగా, తాను కూడా ప్రతి నెలలో ఒకరోజు విద్యార్థులందరికీ పెరుగు మజ్జిగతో భోజనం పెట్టిస్తానని ప్రకటించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. వీరి నుండి ప్రేరణ పొందిన కొంతమంది తల్లిదండ్రులు కూడా ఈకార్యక్రమానికి సహకరించాలని, గొప్ప ఆలోచన చేసి మంచి మనసుతో పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థిని పిడుగు అర్చన తల్లిదండ్రులు, వారి కుమార్తె పుట్టినరోజు సందర్భంగా బుధవారం వారి సొంత ఖర్చులతో పాఠశాలలో చదువుతున్న పిల్లలందరికీ పెరుగు, మజ్జిగను ఏర్పాటు చేసి, అర్చన చేతుల మీదుగా వడ్డించేలా చేశారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యా యులు తమ్మన వేణుగోపాలరావు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే తన లక్ష్యమని, అందరి యొక్క సంపూర్ణ సహకారం వల్లనే ఇదంతా సాధ్యమైందని చెప్పారు. సంవత్సరంలో బడి జరిగిన అన్ని రోజులు పాఠశాలలోని విద్యార్థులందరూ ప్రభుత్వ మెనూతోపాటుగా, అదనంగా పెరుగు, మజ్జిగతో భోజనాలు చేసేలా చేయడం కూడా తనయొక్క లక్ష్యం అని, అది అందరి సంపూర్ణ సహకారంతో భవిష్యత్తులో ఖచ్చితంగా నెరవేర్చుతాననే నమ్మకం తనకు ఉందని తెలిపారు. ఇంత మంచి బృహత్తరమైన గొప్ప కార్యక్రమానికి సహకరిస్తున్న అందరికీ పేరుపేరునా ప్రధానోపాధ్యాయులు వేణుగోపాలరావు కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రి అచ్చంనాయుడును కలిసిన డీసీఎంఎస్ చెర్మెన్లు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్ర మంత్రి వ్యవసాయ సహకార మార్కెటింగ్ డెయిరీ డెవలప్మెంట్, మత్స్యశాఖ మాత్యులు కింజరపు అచ్చయ్యనాయుడును విజయవాడ గవర్నర్ పేట వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా, కలిసిన ఉమ్మడి కృష్ణాజిల్లా డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ గుంటూరు డిసి ఎంఎస్ చైర్మన్ శ్రీవద్రానం హరిబాబు నాయుడు ప్రకాశం జిల్లా మురళీకృష్ణ, ఏలూరు జిల్లా కసిరెడ్డి, అనంతరం సహకార మార్కెటింగ్ బలోపేతానికి సహకారం అందించాలని కోరారు. మంత్రి అచ్చయ్య నాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వం సహకార మార్కెటింగ్ సొసైటీలను నిర్వీర్యం చేసిందని పూర్వ వైభవం తీసుకువచ్చే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా మార్కెటింగ్ సొసైటీలను తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు, రూపొందిస్తున్నామని అన్నారు.

## వైజెఆర్ డిఎంఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో అవగాహన సదస్సు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం వైజెఆర్ డిఎంఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రొఫెషనల్ బాడీస్ ఫర్ డిప్లొమా అండ్ ఇంజినీరింగ్ స్టూడెంట్స్ అనే అంశం మీద అవగాహన సదస్సు జరిగినది. ఐ ఎస్ టి ఇ జాతీయ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ టి ఎస్ ఎస్ బాలాజీ మాట్లాడుతూ డిప్లొమా, ఇంజినీరింగ్ విద్యార్థులకు ప్రొఫిషనల్ సంస్థలలో సభ్యత్వం వలన చాలా మేలు జరుగుతుంది., ఉద్యోగ అవకాశములు త్వరగా వస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టరు నాగజ్యోతి, మెకానికల్ విభాగాధిపతి డాక్టరు నాంచారయ్య, ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పౌష్టికాహారం



**మొవ్వ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని భట్లపెనుమర్రు గ్రామంలో నూతనంగా చలసాని బలరామయ్యచే స్థాపించబడిన పింగళి వెంకయ్య రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ వారిచే బుధవారం 16 మంది గర్భిణీ స్త్రీలకు, 6గురు బాలింతలకు. సంవత్సరంలలోపు బాలబాలికలు 84 మందికి పౌష్టికాహారం అందించారు. ఈ సందర్భముగా ట్రస్ట్ సి.ఇ.ఓ డాక్టర్ తలశిల మల్లిఖార్జున వర ప్రసాదరావు, మాట్లాడుతూ గ్రామంలో అందరికీ ప్రతిరోజు పౌష్టికాహారం అందించడం బాలబాలికలు ఉన్నంతముగా ఎదిగేందుకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు ట్రస్ట్ ద్వారా చేపడుతామని వారికి ఉపాధి అవకాశాలు పెంపుదలకు అవసరమైన నైపుణ్యాలు అభివృద్ధి కి శిక్షణను సైతం అందించడం ట్రస్ట్ చైర్మెన్ చలసాని బలరామయ్య లక్ష్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ మట్టా ఇందిర మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కొండేటి.ఇందిర, పంచాయతీ కార్యదర్శి వి.ప్రభు కుమార్, ట్రస్ట్ సిబ్బంది పొనుగుమాటి.లక్ష్మణ రావు, పీటా.గీతా క్రిష్ణ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999